

ఒకే ఒక్క
మిథునం
మిథునం
శ్రీరమణ
దస్తూరీ తిలకం :: బాపు

ఒకే ఒక్క

మిథునం



వాహిని బుక్స్

"యడ్లపాటివారి ఇల్లు"
ఇం.నెం. 1-9-286/2/P విద్యానగర్
(రామకృష్ణమఠంవద్ద)
హైదరాబాద్ - 500044

OKE OKKA MITHUNAM
(Exactly as originally printed in RACHANA - Telugu Monthly in February, 1998)
by ***Sriramana***

First Edition : October, 2011
Reprint : August, 2013

Publication No. 1

Script, Illustrations and Cover Painting :
Dr. Bapu

Produced & Published by :
Vahini Books (V.B.)
'Yadlapati's Home'
H No. 1-9-286/2/P
(Near Ramnagar Gundu)
Vidyanagar
Hyderabad - 500 044
Ph : 040 - 2707 1500

A Service Oriented Institution Administered by Y.V.S.R.S. TALPA SAI

Sole Distributors :
M/s. Navodaya Book House
H.No. 3-3-865
Opp. Arya Samaj Mandir
Kachiguda, Hyderabad - 500 027
Ph: 040 - 24652387

Layout & Designed by :
Rachana Entinti Patrika, Vidyanagar, Hyderabad - 500 044

Text & Title Printed at :
Charita Impressions
1-9-1126/B, Azamabad, Hyderabad - 500 020

Total Pages : 42

Price : ₹ 60/- :: US $ 10

ISBN : 978-81-928000-0-4



ఈ

ఒకేఒక్క మిథునం

ఆ

ఒకేఒక్క రమణకి

బాపు

శ్రీరమణ

'రచన' శాయి

చాలా రోజులుగా మనసులో మెదుల్తున్న కథ రాశాను. మనసు కొంచెం తేలిక పడింది.

ఒక్కోసారి రచయిత మెదడులో పుట్టిన ఊహలు కాగితం మీద పెట్టకుండా వుండలేని పరిస్థితి వస్తుంది. అది గొప్పదా కాదా తర్వాత సంగతి - ముందా బరువు దించుకోవాలి. ఈ వృద్ధ దంపతులు నాకు భారమై కూచున్నారు.

నేనప్పుడు ఆంధ్రప్రభ వీక్లీలో పనిచేస్తున్నా. కాని ఒక మిత్రుని మాట మేరకు ఆంధ్రభూమి వీక్లీకి యిచ్చా. నాలుగు వారాల పాటు అచ్చు వేశారు. మధ్యలో ఒక పేజీ మిస్సయింది. అలాగే అచ్చయింది.

గోరుచుట్టు మీద రోకటి పోటులా, మూలిగే నక్క మీద తాటిపండులా, ఇంకోలా, మరోలా - అంతటితో పూరుకోకుండా ఆ వీక్లీ సంపాదకతుల్యుడు, "చూశారా! ఎవ్వరూ కనిపెట్టలే ఓ పేజీ జంపైనా" అన్నాడు.

నేను ఒక కామా కోసం, ఫుల్‌స్టాప్ కోసం, చిన్న పదం కోసం బుర్ర పగలకొట్టుకోవడం ఎంతటి ఘోర అవివేకమో తెలిసివచ్చింది.

ఆ విధంగా 'మిథునం' విషయంలో తొలి మొట్టికాయ పడింది. కాని పాఠకుల ప్రతిస్పందన చాలా బావుంది.

అంతకు ముందు 'మిథునం' కథని మరోసారి కడసారిగా రాసి బాపు రమణలకి అభిప్రాయం కోసం యిచ్చాను.

అవి శ్రీభాగవతం కథా చర్చలు నడుస్తున్న రోజులు. ఇక్కడే గెస్ట్‌హౌస్‌లో వుండేవాళ్ళం.

రమణగారు చాలా బావుందని చెప్పారు.

బాపుగారు తెల్లారి పుదయం ఏమీ మాట్లాడకుండా నా చేతిలో కవరొకటి పెట్టారు.

కవరు తీసి చూద్దును కదా - ఒక్కసారి కళ్ళు జిగేల్ మన్నాయి. 28 పేజీలు బాపు దస్తూరిలో, 'మిథునం' కథ!

ఆనందంగా, ఆబగా బాపు రాతలో చదువుకున్నాను.

కాస్త తేరుకుని, "ఏమిటి సార్ యిది?" అన్నాను.

"అప్పే ఓసారి రాస్తే నాకు బాగా అర్థమవుతుంది. అందుకే రాశాను" - అంటూ ఆ ప్రసక్తి ముగించారు.

దాన్ని బాపుగారే అమెరికాలో వుండే మిత్రులు డాక్టర్ జంపాల చౌదరిగారికి పంపారు.

ఆ విధంగా కథ అమెరికా చేరింది.

జంపాల చౌదరిగారు 'మిథునం'పై మంచి విశ్లేషణ రాసి నెట్‌లో పెట్టారు. ఇంతవరకు ఇంగ్లీషు, తెలుగు భాషలలో



వచ్చిన భార్యాభర్తల కథల్ని ప్రస్తావించి, 'మిథునం'కి కొంచెం ఎక్కువ మార్కులు వేశారు. కోరిన వారికి బాపు దస్తూరిలో వున్న కథ ఫొటోస్టాట్ వుచితంగా పంపుతానన్నారు. ఆ విధంగా దాదాపు వందమందికి 'మిథునం' కథని బాపు రాతలో పంపారు.

కొన్నాళ్ళ తర్వాత జంపాలగారి నుంచి డాలర్ చెక్ అందింది. 'మీ కథలు పుస్తకంగా వేసుకోండని' ఆ చెక్‌కి సూచనని జత పరిచారు. అప్పటికే అమెరికా నుంచి, స్వదేశం నుంచి ఫోన్లు, వుత్తరాలు, టెలిగ్రామ్‌లు!

ప్రముఖ కథారచయిత శ్రీపోరంకి దక్షిణామూర్తి రు.116/-లతో ఘాటుగా అభినందించారు.

ఆయన బోణీ మంచిదే!

ఆ తర్వాత 'మిథునం' మీద రాబడి అధిక చక్కగా రాసాగాంది. ఇంకా సాగుతూనే వుంది.

ఆ సంవత్సరం ఢిల్లీ కథ జాతీయ అవార్డ్ మిథునానికి వచ్చింది.

ఇవి యిలా నడుస్తూ వుండగా 'రచన' శాయి బాపు దస్తూరిలో యథాతథంగా 'రచన' (ఫిబ్రవరి, *1998*)లో ప్రచురించారు. పై సంగతిగా బాపుతో నాలుగు బొమ్మలు వేయించారు. అద్భుతమైన అర్ధనారీశ్వర రూపాన్ని 'రచన' ముఖ చిత్రంగా వేసి "దస్తూరీ తిలకం" అని విశేషణం తగిలించి మరీ లోకం మీదికి వదిలారు.

మళ్ళీ పాఠకులు చదివి ఆనందించారు.

మరోసారి 2000, మే 'రచన' సంచిక కేవలం ఒక్క 'మిథునం' కథతోనే వెలువడింది.

నాకు మంచి పారితోషికం లభించింది. అంతకు మించి మంచి పేరొచ్చింది.

అన్ని భాషల్లోకి అనువదితమైంది. కొన్ని భాషల్లో ఇద్దరు ముగ్గురు కూడా అనువదించారు. నాలుగు విదేశీ భాషల్లోకి తర్జుమా అయింది.

సాహిత్య ప్రియులు, కథా ప్రియులు బాపు దస్తూరిలో వున్న కథని ఫొటోస్టాట్ కాపీలు తీసి పంచిపెట్టారు. కొందరు, "నా వంతు వంద, నా వంతు యాభై" అంటూ సరదాకి వుత్తరాల ద్వారా తెలిపేవారు.

ఒకరోజు సుప్రసిద్ధ రచయిత, దర్శకుడు ఎం.టి.వాసుదేవన్ నాయర్ నుంచి జాబు వచ్చింది.

'మిథునం' కథ మళయాళంలో, ఇంగ్లీషులో చదివాననీ, చాలా నచ్చిందని రాశారు.

'సినిమా రంగం నుంచి తప్పుకుని తొమ్మిదేళ్ళు అయింది – తిరిగి ఇన్నాళ్ళకు యీ కథ నన్ను వూరిస్తోంది. సినిమా తీయడానికి నిర్ణయించుకున్నాను. మిగతా విషయాలు మా నిర్మాతలు నీతో మాట్లాడతారు' – యిదీ దాని సారాంశం.

అలాగే నిర్మాత మాట్లాడారు.

"ఎంటీవి లాంటివారు తీయడమే నాకు గౌరవం" అన్నాను.

అయినా వాసుదేవన్ నాయర్ చాలా స్పష్టంగా మాట్లాడి డబ్బు పంపే ఏర్పాటు చేశారు.

ఆదిశంకరుని పుట్టిన వూరు 'కాలడి'లో తీస్తానని, 'ఒరు చెరు పుంజిరి' (ఎ స్లెండర్ స్మైల్) అని పేరు పెట్టానని తెల్పారు.

అది సినిమాగా వచ్చింది. ఏషియా ఫిలిం ఫెస్టివల్‌లో అవార్డు తీసుకుంది. ఎసియా నెట్ ఛానెల్‌లో తరచు యీ సినిమా వస్తుంటుంది.

ఇక్కడ ఆకాశవాణిలో శబ్దనాటికగా వచ్చింది. స్టేజి ప్లేగా ప్రదర్శితమైంది.

'మిథునం'లోని ఘట్టాలను తెలుగు సినిమావారు అనువాయితీగా కాపీకొట్టి లబ్ధి పొందారు. పేరు చెబితే అచ్చిరాదనే సెంటిమెంట్‌ని తుచ తప్పక అమలు పరిచారు.

గుమ్మడి వెంకటేశ్వరారావుగారికి 'మిథునం' కథంటే చాలా యిష్టం. ఆయన అమెరికా తానా సభలకు వెళ్ళినపుడు ఒక ఇంటర్వ్యూలో, "మీకు నచ్చిన గొప్ప కథ ఏది" – అని అడిగితే 'మిథునం' అని చెప్పారు. అంతేకాదు ఆయనకి అప్పదాసు పాత్ర పోషించాలని మక్కువ. ఆడపిల్లలు ఇంటికి వచ్చినపుడల్లా, "అమ్మాయ్! నా సరసన ఎవరు బావుంటారు?" – అని అభిప్రాయం అడిగేవారట. 'షావుకారు' జానకి అయితే చాలా బావుంటుందనేది ఆయన అభిప్రాయం.



సవోదయ పబ్లిషర్స్ మరికొన్ని కథలతో 'మిథునం' కథా సంపుటిని తీసుకువచ్చారు. ఇప్పటికి (పదేళ్లలో) ఆరేడు ఎడిషన్లు పడింది.

ఒక పుస్తకప్రియుడు – పేరు సతీష్‌బాబు – 'మిథునం' ఒక ఎడిషన్ మొత్తాన్ని కొని కథాప్రియులకు పంచిపెట్టాడు.

సుమారు అయిదు కథా సంకలనాలలో మిథునానికి చోటు కల్పించారు. 'వందేళ్ల తెలుగు కథ', ఆ సంవత్సరపు 'కథ' సంకలనంలో మాత్రం 'మిథునం' స్థానం పొందలేక పోయింది.

క్రమంగా 'మిథునం' కథ ఒక ప్రత్యేకతను సంపాయించుకుంది. పెళ్లిళ్లు, పేరంటాలు, గృహప్రవేశాలు, షష్ఠ్యబ్ది పూర్తి వేడుకలు వచ్చినపుడు యీ కథని బాపు బొమ్మలతో అందంగా ముద్రించి బంధుమిత్రులకు జ్ఞాపికగా యివ్వడం పరిపాటి అయింది. ముఖ్యంగా షష్ఠ్యబ్ది, సప్తతి లాంటి సందర్భాలలో యీ కథ ఒకరు చదవడం, అందరూ వినడం రెండు మూడు చోట్ల గమనించాను.

'మిథునం' కథ యీ పది పన్నెండేళ్ళలో లక్ష కాపీలకు పైగా అచ్చయింది.

ఇటీవలే "మిథునం అండ్ అదర్ స్టోరీస్" పేరుతో శ్రీ చంద్రహాస, శ్రీ మొహాపాత్ర ఇంగ్లీష్‌లోకి అనువదించగా, సి.పి. బ్రౌన్ అకాడమి వారు ప్రచురించారు. దీనికి మాన్యులు ఆచార్య సి. సుబ్బారావు (మాజీ చైర్మన్, ఉన్నత విద్యాశాఖా మండలి, ఆం.ప్ర.) ఆప్యాయంగా తమ ముందుమాట రాశారు.

"తెలుగు వారి సంప్రదాయంలో 'మిథునం' ఒక భాగం అయింది" అని ఒక ప్రముఖుడు కితాబు యిచ్చాడు.

ప్రస్తుతం మాంచెస్టర్‌లో డాక్టర్‌గా పనిచేస్తున్న కథారచయిత, నాటి 'జ్యోతిచిత్ర' సంపాదకులు డా॥ వివేకానందమూర్తి రచయితకి "మిథున చక్రవర్తి" అనే సరదా బిరుదు ప్రదానం చేశారు.

ఒకానొక మహానగరంలో రాజమహల్ లాంటి యిల్లు కట్టుకుని దానికి "మిథునం" అని పేరు పెట్టుకుని రచయితకి ఒక బంగారు కాసు జ్ఞాపికగా పంపిన సందర్భం వుంది.

సుప్రసిద్ధ మిథునం "వసుంధర" నా కథని ఆకాశానికెత్తుతూ బోలెడు మంచిమాటలు రాసి తమ సంస్కారాన్ని చాటు కున్నారు.

సుప్రసిద్ధ రచయిత్రి శ్రీమతి పొత్తూరి విజయలక్ష్మి ఓ మధ్యాహ్నంవేళ ఆంధ్రప్రభ ఆఫీసు కొచ్చి, "హమ్మయ్య మిమ్మల్ని చూద్దామని వచ్చామండీ... మేం చిత్తరంజన్‌లో వుంటాం... మా వారు రైల్వే..." అన్నారు ఆయాసపడుతూ.

"అబ్బా! అంత దూరం నించి వచ్చారా!" అని ఆశ్చర్యపోతుంటే, "లేదండీ ఇప్పుడు యిక్కడే శంకరమఠం దగ్గర వుంటున్నా"మని నా అత్యుత్సాహాన్ని నీరు కార్చారు. ఎక్కడ చిత్తరంజను, ఎక్కడ నల్లకుంట!

"కడిమి చెట్టు పన్నెండేళ్ళకోసారి పూస్తుంది. ఇప్పుడు మా శ్రీరమణ పూసింది" అన్నారు ఆరుద్ర.

రంగనాయకమ్మ ఒక చక్కని కలని కథగా చెప్పారన్నారు. చివర్లో ఆ పెద్దాయనని చంపవలసిన అవసరం లేదన్నారు.

ఇంకా కొందరు ఏమన్నారంటే – "బావుంది, కాని అంత నిడివి అనవసరం" అన్నారు.

"కాదండీ ఆ పెద్దవాళ్లిద్దరూ విశ్రాంతిగా, రుతువుల్ని రుతుధర్మాల్నీ ఆస్వాదిస్తూ నిడివైన జీవితం గడుపుతున్నారని నా సూచన" – అన్నాడు రచయిత.

"అయితే ఓకే" – అన్నాడు మొదటాయన.

"ఇందులో అంత విశేషం ఏముంది? బ్రాహ్మిన్ స్టోరీ" – అన్నాడొకాయన, ఆవదం తాగినట్లు ముఖం పెట్టి.

"ఔను. బ్రాహ్మిన్ రాసేది బ్రాహ్మిన్ స్టోరీయే కదా!" – అన్నాడు రచయిత.

ఇది మరీ తలబిరుసుగా అనిపించిందాయనకు.

"అఫ్‌కోర్స్... స్టైలిష్ గుడ్... ఏముంది అన్నీ బాపనోళ్ల వంటలే... బాపు రాశాడనేసరికి లేని పేరొచ్చేసింది" – అని ఒకావిడ నోరు చేసుకుంది.

"నేను భోజన ప్రియుణ్ణి. అంచేత అవే తింటా... అవే రాస్తా... అదే రాస్తా" – అని శ్లేషించాడు కథకుడు.

"ఇందులో పురుషాహంకారం వుంది" – 'చస్తావ్ ఫో' అన్నట్టు శపించింది.

శాపాల మీద ఇద్దరికీ నమ్మకం లేదు కాబట్టి 'నో ప్రాబ్లెమ్' అనుకున్నాడు రచయిత.

ఇహ బాపు - హైపు అంటే నేచురల్లీ... !

బంగారానికి తావి అబ్బడం విశేషణంగాని మట్టికి తావి అబ్బడం విశేషం కాబోదు.

"మా గురువుగారు మల్లాది రామకృష్ణశాస్త్రిగారి సరసన యీ కథకుడు చిన్నపీట వేయతగినవాడే" - అని వివికె 'సరాగ' రంగారావు అనక అనక ఓ మంచిమాట అన్నారు.

మల్లాదివారి అబ్బాయి శ్రీమల్లాది నరసింహశాస్త్రిగారు మా ఇల్లు వెతుక్కుంటూ ఓ శుభోదయాన వచ్చారు.

మల్లాది వారి "కృష్ణాతీరం" డీలక్స్ ఎడిషన్ బహూకరించారు.

"తమ్ముడు శ్రీరమణకి నాన్నగారి ఆశీస్సులతో" - అని దీవిస్తూ మరీ యిచ్చారు.

"రంగారావు మాట తూలాడనుకున్నాను. కథ చదివాక తూలుదు కాదని నిర్ధారించుకున్నాను" - అంటూ వారి కుటుంబంలో కలుపుకున్నారు.

దీన్నొక గొప్ప అవార్డుగా ఎప్పటికీ భావిస్తాను.

ఇంకా - ఆ మధ్య అమెరికా వెళ్లినపుడు ప్రముఖ ఎముకల డాక్టరు గురవారెడ్డి (సన్‌షైన్ హాస్పిటల్స్), ఆచార్య సి. మృణాళిని 'మిథునం' కథని సి.డి.లో నాటకీయంగా రికార్డ్ చేశారు.

అక్కడ కారులో వెళ్తూ పాటల్లాగే మాటలూ వినడం అలవాటు. అలా వినిపిస్తూ వుంటుంది 'మిథునం'.

ఇందులో సామాజిక స్పృహ బొత్తిగా లేదని సమాజంపట్ల బాధ్యతగల కొందరు వాపోతూ వుంటారు.

రచయిత యీ అభిప్రాయంతో పూర్తిగా ఏకీభవిస్తున్నాడు.

"కొంచెం హాస్యం, తెలుగు భాష - యీ రెండూ కథని నిలబెట్టాయ్... అంతకంటే ఏం లేదు" - అంటూ వొళ్లు విరుచుకుంటూ ఆవలించిన వాళ్లున్నారు.

ఆవలింతే జవాబు!

'మిథునం' అచ్చులో వచ్చి పుష్కరం దాటింది. ఇప్పటికీ అడపాదడపా ప్రశంసలు వినిపిస్తూనే వుంటాయి.

తెలుగులో ఎప్పటికైనా సినిమాగా తియ్యాలనే విక్రమార్కులలో మిత్రులు స్రవంతి రవికిశోర్, తనికెళ్ళ భరణి, ఎల్.వి.
శ్రీరామ్ ప్రముఖులు.

'మిథునం' నా ప్రతిభకు మించిన పేరు తెచ్చి పెట్టింది. నాకు సంతృప్తిగా, సంతోషంగా వుంటుంది. ఇంత ప్రఖ్యాతి రావడానికి కారకులైన పాఠక మహాశయులకు వందనాలు!

బాపుగారు వారినికోసారైనా ఫోన్లో 'మిథునం' కథని ప్రస్తావిస్తుంటారు.

ఇదిగో, రమణగారి మీద ఆన.... యిప్పుడే ఫోన్ చేశారు.

"మిథునం మళ్ళీ చదివా.... గాడ్ బ్లెస్ యూ" - అన్నారు.

బాపు హైపుతో 'మిథునం' సర్వే సర్వత్రా వర్ధిల్లాలని కోరుకుంటున్నాను.

ఒక బ్రాహ్మణ కథకి ఖండాంతర ప్రచారం కల్పించిన డా॥ చౌదరిగారికి మేలగుగాక!

శ్రీరమణ

1.9.2011

శ్రీఖర నామ సం॥ వినాయక చవితి



హాస్య సంస్థాపనార్థాయ....

సృష్టి, స్థితి, లయ ఆధారంగా కొనసాగుతోందీ అనంతవిశ్వం. వాటిలో సృష్టి, స్థితి జగదానంద కారకాలు. మరి జగదానందకారకుడికి కూడా లయ విషాదమే! ఆ విషాదంలో వినోదాన్ని మేళవించడానికే – లయ సంగీతంలో అంతర్భాగమైంది. సృష్టికి స్థితి లయలుంటే సంగీతానికి శృతిలయలు. సంగీతం వాణీనాథుడితో, నటరాజుతో జతపడి సృష్టి, లయలపట్ల సమభావం కలిగించింది. సంగీతాన్ని అర్థవంతం చేసే సాహిత్యం – లయలో సంగీతాన్ని మాత్రమే గుర్తించింది. కళాత్మకంగానే తప్ప అంతాన్ని సూచించే లయకి కవుల సృష్టిలో తావు లేకపోవడం గమనార్హం.

సాహిత్యం నవరసభరితం. నవరసాల్లో హాస్యానికున్న ప్రాచుర్యం రసికవిదితం. పాండిత్యంలో వికటకవుల అసమాన ప్రతిభకి ప్రజలు, ప్రభువులు పట్టం కట్టడం జగద్విదితం. ఐతే సాహిత్యంలో హాస్యం కత్తిమీద సాము. వెకిలి, చౌకబారు తనాలకి ప్రాముఖ్యమిస్తే అది అపహాస్యం కావడం తథ్యం. సభ్యత, సంస్కారం, సృజనాత్మకత కలగలిపి ఉత్తమ హాస్యానికి స్థితికారకులైన ఆధునికుల్లో మొక్కపాటి, పానుగంటి, మునిమాణిక్యం, గురజాడ, ముళ్లపూడి నామాలు చిరస్మరణీయం.

అన్నింటా వారికి సాటివస్తూ హాస్యరచనలో లివింగ్ లిజెండ్ అనతగ్గ శ్రీరమణ సమకాలికులు కావడం మన అదృష్టం. హాస్యాన్ని నవరసభరితం చేయగల అపూర్వ ప్రజ్ఞకు నిదర్శనం వారి 'మిథునం' కథ.

ఓంకార నాదానికి బ్రహ్మాండం బ్రద్దలై సృష్టి ఆవిర్భవించిందని వేదాలు వేల సంవత్సరాల క్రితం అన్నాయి. బిగ్‌బాంగ్ సృష్టికి కారణభూతమని సైన్సు వందేళ్ల క్రితం చెప్పింది. మూలాల జోలికి వెళ్లకపోతే – సృష్టికి మూలం అందరికీ తెలిసినదే!

అదే మిథునం!

శోకం శ్లోకమై కావ్యసృష్టికి నాంది పలికిందని వాల్మీకి కథ చెబుతుంది.

ఆ శోకానికి కారణభూతం క్రౌంచ మిథునం.

అలా సృష్టికే కాదు కావ్యసృష్టికీ మూలం మిథునం.

కావ్యానికి ఆలంబన కథ.

అలనాటి రామాయణం నుంచి నేటి సినీ ప్రేమాయణం వరకూ – కథలన్నీ మిథునం చుట్టూ తిరగడం రివాజుగా కొనసాగుతోంది. పచ్చకామెర్ల రోగికి లోకమంతా పచ్చగా కనిపించడం భ్రమ కావచ్చు కానీ – రసపుష్టి గల కథలకు మూలం మిథునం కావడం మాత్రం సృష్టి అంత వాస్తవం.

నూరేళ్లు దాటిన తెలుగు కథలో – మిథునం మీద, మిథునం కోసం, మిథునం యొక్క అంశాల్ని ధాటిగా చెప్పిన కథకులు ఒకరా, ఇద్దరా... ఎందరో!

కానీ 'మిథునం' పేరిట, మిథునం మూలాల్ని స్పృశించిన ఒకేఒక్కరు శ్రీరమణ.

కథగా 'మిథునం' రచనా ప్రతిభకి పరాకాష్ఠ.

ఆ కథకి లభించిన అనూహ్య ఆదరణ తెలుగు పాఠకుడికి అత్యుత్తమ యోగ్యతాపత్రం.

అగ్గిపుల్లా, సబ్బుబిళ్లా – కాదేదీ కవిత కనర్హం అన్నారు శ్రీశ్రీ.

వయసు మళ్లినా, సొగసు హాళ్లినా కాదేదీ ప్రేమకనర్హం అంటారు శ్రీరమణ.

'మిథునం' కథానాయకుడు అప్పదాసు, కథానాయిక బుచ్చిలక్ష్మి – నేడో రేపో అనే వయసులో ఉన్న ముసలి

దంపతులు/ప్రేమికులు. కాటికి కాళ్లు చాచుకుని కూర్చున్నవాళ్లని కూడా అనొచ్చు కానీ – వాళ్లు తినడానికి తప్ప కూర్చోరు. నిద్రకి తప్ప మేను వాల్చరు. తిట్టే నోటితో విరసాన్ని సరసం చేస్తారు. తిరిగే కాలుతో నీరసాన్నీ సరసం చేయగలరు. ప్రణయంలేని ప్రణయకలహాలతో విరహమెరుగని అహరహ సమక్షంలో అలుపెరుగని బాటసారులు వారు. ఏకాంతంలో విసుగు–విరామాలకీ, ఇతరులకీ తావివ్వరు. తావిచ్చినా ఇవ్వకపోయినా తావి వారి దైనికంలో దైవికం.

వర్గీకరణని లాక్షణికులకు విడిచిపెడితే –

ఇతివృత్తాన్ని బట్టి కథ.

పేజీల్ని బట్టి పెద్ద కథ.

అంశాన్ని బట్టి కథానిక.

సంభాషణపరంగా నాటిక.

వర్ణనాత్మకంగా కావ్యం.

దాంపత్యసారానికి వ్యాకరణం.

జీవనవేదానికి ఉపనిషత్తు.

ఇదీ శ్రీరమణ విరచిత 'మిథునం!

'ఊరి నడిబొడ్డున విశాలమైన స్థలం – చుట్టూ వత్తుగా పెరిగిన చెట్లు – అందులో గన్నేరులూ గోరింటలూ మునిగోరింటలూ... రేగికంపా... గచ్చపొదలూ... మధ్యమధ్యన ఎత్తుగా నిలబడి పహరా కాస్తున్న సిపాయిల్లా తాడిచెట్లూ – వాటి ఆకులకు తేనెపట్లూ మొవ్వుల్లో కాకిగూళ్లూ వుండేవి....'

ఇంకా ఎన్నో మనోహరాలతో ప్రాకారవర్ణన. ఆ పచ్చటి ప్రాకారం మధ్యలో – కొండపల్లి బొమ్మలా, కొలను మధ్య తామర మొగ్గలా ఉన్న ఓ చిన్న ఒంటిదూలం పెంకుటిల్లులో మొదలౌతుంది కథ.

కొన్ని దశాబ్దాల క్రితం – డాబా సంస్కృతి ఇంకా బలపడని రోజుల్లో – పెంకుటిళ్లూ, మండువా ఇళ్లూ, ఒంటిదూలం ఇళ్లూ – గ్రామాల్లో మధ్యతరగతికి నీడనిచ్చిన ఆశ్రయాలు, ఆశ్రమాలు.

రచయిత వాటిని కళ్లకి కట్టించిన విధానం – పురాతత్వ శాస్త్రజ్ఞుల తవ్వకాల్లోంచి బయటపెట్టినట్లుంది.

'అమ్మ కొంగు పట్టుకుని నిలబడ్డ పిల్లల్లా అరటి పిలకలూ;
వాటి నీడన అల్లం మొసులూ, కంద పిలకలూ;
ఇంకోవైపు మెరకమీద వంగలూ మిరపలూ;
కంచె వారగా కాకర బీర దొండ పాదులూ;
ఓ మూలగా రోజూ నీళ్లు అడగని బాదం చెట్టూ, ములగా;
పక్కపక్కనే ఉన్నా అంటీముట్టనట్లుండే తోడికోడళ్లలా దబ్బ, దానిమ్మలూ....'

– ఇంకా అక్కడి వివరాలన్నీ రచయిత మాటల్లో విన్నాక – ఓహ్... అలాంటి తోటొకటి – ఆరాధనాలయమై, జీవనాధార నిలయమై ఉంటే – ఈ జీవితానికది చాలనిపించదూ!

శౌనకాది మునులకి సూతుడు పురాణాలు చెప్పాడు. వైశంపాయనుడు జనమేజయుడికి మహాభారతం వినిపించాడు. సంజయుడు ధృతరాష్ట్రుడికి కురుక్షేత్ర సంగ్రామాన్ని కళ్లకి కట్టించాడు. శుకబ్రహ్మ పరీక్షిత్తుకి భాగవతం వివరించాడు.

కథని రచయిత, ముఖ్యపాత్రలు కాక – కథకి సంబంధించని ఇతర పాత్రలు నడిపించే – ఈ ప్రాచీన సంప్రదాయాన్ని శ్రీరమణ కూడా అనుసరించారు.

'మిథునం' కథని మనదాకా తీసుకొచ్చింది అప్పదాసుకి దూరపు వరుసలో మేనల్లుడు. కథలో అతడు మేనల్లుడుగా పరిచయమై అనామకుడుగా మిగిలిపోవడం కాకతాళీయం కాదు.

మచ్చుకి మహాభారతంలోని ఓ ముఖ్యఘట్టం :



'నేడు మొదలుగా సప్తదినంబులలోన తక్షక విషాగ్ని దగ్ధుడవై యమసదనంబునకు పోయెదవుగాక' అని శృంగి పరీక్షిన్మహారాజుని శపించాడు. ఆ కబురు తెలిసిన పరీక్షిత్తు ప్రాణభయంతో – ఒంటిస్తంభపు మేడకు తరలి వెళ్లాడు. రాజును కాటేయడానికి బయల్దేరిన తక్షకుడికి – దారిలో ఓ అడవిలో కశ్యపుడనే బ్రహ్మర్షి ఎదురయ్యాడు. తన విషానికి విరుగుడు వేస్తానన్న కశ్యపుణ్ణి సవాలు చేస్తూ తక్షకుడు అక్కడున్న పెద్ద మఱ్ఱిచెట్టుని కరిచాడు. ఆ చెట్టు వెంటనే బూడిదగా మారిపోతే – కశ్యపుడు తన మంత్రబలంతో – దాన్ని ఎప్పటిలా చెట్టుగా మార్చాడు. తన విషం పరువు పోతుందని భయపడ్డ తక్షకుడు – కశ్యపుడికి వెలలేని కానుకలిచ్చి వెనక్కి పొమ్మన్నాడు. కశ్యపుడు కూడా తన దివ్యజ్ఞానంతో – కానున్నది కాక మానదని గ్రహించి – ఆ ధనం తీసుకుని వెళ్లిపోయాడు.

జనం లేని అడవి నడుమ జరిగిన ఈ కథ ఎలా తెలిసిందిట? హస్తినాపురంలోని విప్రుడొకడు కట్టెల నిమిత్తం అడవికి పోయి, తక్షకుడు కాల్చడానికి ముందే ఆ వృక్షాన్నెక్కి – దానితోపాటే బూడిదైపోయాట్ట. కశ్యపుడి మంత్రబలంతో చెట్టుతోపాటే పునర్జీవితుడై – హస్తినాపురికి తిరిగి వచ్చి జరిగింది పురజనులకి చెప్పాట్ట.'

పై కథలో పాత్ర చిన్నదైనా కశ్యపుడు పేరుతో పరిచయమయ్యాడు. చెట్టుమీదున్న విప్రుణ్ణి మాత్రం కవి అనామకుడిగానే ఉంచేశారు. కారణం కథ చెప్పడం మినహా ఆ పాత్రకి మరే విశిష్టతా లేదు.

'మిథునం'లో అప్పదాసు మేనల్లుడి పాత్రా అలాంటిదే! ఆ పాత్రకి పేరు లేకపోవడమూ అలాంటిదే!

'పచ్చటి పెరడుకీ పాడిపశువుకీ పొత్తు కుదరదని' ఆవునీ దూడనీ వేరే ఇంట పోషణలో పెట్టాడు అప్పదాసు. ఆ ఇంటి బుడతడే ఈ మేనల్లుడు. పాలచెంబుతో దర్జాగా రెండు పూటలా వాళ్లింటికి వెళ్లే ఆ మేనల్లుడు చూసిందీ, చెప్పిందీ, అనుభవించిందే ఈ కథ. తామరాకుపై నీటిబొట్టులా ఉంటూ రసాయనచర్యలో ఉత్ప్రేరకంలా కథ నడిపించే పాత్ర అది. మేనల్లుడి ముందు మిథునం తమ రహస్యలీలల్ని క్రమపద్ధతిలో బయటపెట్టడం కథనంలో ప్రత్యేకత!

మచ్చుకి – అప్పదాసు ఓసారి, 'మా లేడీసుకి నేను రోజూ తలదువ్వి జడేస్తున్నానని ఊరంతా టాంటాం వేస్తున్నావట' అని మొదలెడతాడు.

దానికి, 'వీటికేంగాని, వీపు రుద్ది స్నానం చేయిస్తున్నాడని చెప్పేవురోయ్ – నువ్వసలే లౌక్యం లేని వెధవ్వి' అని బుచ్చిలక్ష్మి ముక్తాయింపు.

'మిథునం' ఎత్తుగడ పకడ్బందీగా ఉంటుంది.

కథారంభంలో బుచ్చిలక్ష్మి తాను వంటకి పోగుచేసిన కట్టెల గురించి, 'రేపు నువ్వు హరీ అంటే చితి పేర్చడానికి కావద్దూ' అని చమత్కరించడం శృంగి శాపాన్ని తలపుకి తెస్తుంది. కాలమే తక్షకుడు, ప్రతి మనిషీ ఓ పరీక్షిత్తు – అన్న హెచ్చరిక – 'దేవుడు విస్తరాకులమీద పేర్లు రాసి పెడతాడు. మనం పుట్టగానే వీడికి ఇన్ని దీనికి ఇన్ని అని ఎంచి వాటికి వరసాగ్గా అంకెలు వేసేసి ఆకులమీద దస్కత్తులు పెట్టేస్తాడు. వాడి వంతు ఆకులు చెల్లిపోతే మిగిలేది నేల. ఆ అంకెలు కనిపించవు. ఆ లిపి అర్థం కాదు. అంతా నిగూఢం' అన్న వేదాంతంలో అంతర్లీనం. మృత్యువు శాపమని భయపడక బ్రతుకు వరమని జీవించమన్న సందేశమూ అంతర్లీనమే! పరీక్షిత్తు అంతం ఒంటిస్తంభం మేడలో – అప్పదాసు అంతం ఒంటిదూలం పెంకుటిల్లులో. ఆత్మీయుల వియోగాన్ని 'లైటు తీసుకోవడం' ఎలాగో బుచ్చిలక్ష్మి ద్వారా వివరించి, 'జీవితమంటే అదేరా బడుద్ధాయ్' అని ముగింపు.

ఈ కథలో ఇమిడిన జీవితసారాన్నీ, వేదాంతసారాన్నీ ఆకళింపు చేసుకోలేనివారు బడుద్ధాయిలే మరి!

నీళ్లని అలక్ష్యం చేసి పాల కోసం పరుగులు తీస్తూ దాహార్తులుగా తపిస్తున్న ఆధునికులకి ఈ కథ ఒక మార్గసూచిక!

'నీరుకావి అంగోస్త్రం – పైన ఎర్రటి కాశీ తువ్వాలు తప్ప ఒంటినిండా బట్టకట్టి ఎవరి కళ్లా పడని' అప్పదాసు నిత్య సంతోషి. దాక్షారం సమ్మంధం తప్పిపోవడంవల్ల వైభవానికి దూరమయ్యానని గొణిగే బుచ్చిలక్ష్మి కూడా నిత్యసంతోషి. అందొచ్చి ఆదరిస్తామనే ఐదుగురు కొడుకులు కేశవ నామాలతో ఎక్కడెక్కడో ఊళ్లేలుతున్నా – ఈ మిథునం స్వంత ఊళ్లో తమ పొల్లు తామే పోసుకోవడం గమనార్హం. ఉండేది 'ఇద్దరే అయినా వీధిబడిలా ఎప్పుడూ సందడిగా ఉండే' ఇల్లు వాళ్లది. ఎప్పుడు చూసినా ఏదో పనిలో మునిగిపోయి ఉంటారు వాళ్లు. అగ్రహారం మేల్కొనేది వాళ్ల బావి



'గిలకిలారావాలతోనే. పడియాలు, అప్పడాలు, చల్ల మిరపకాయలు, కుంకుళ్ళు వగైరాలు ఎండపోసి – చిన్నపిల్లలు బాణాసంచా ఎండబెట్టు
కున్నంత ఉత్సాహంగా కాపలా కాస్తారు. తోటపని చేస్తూ, 'మిడిమేలపు దొరలకంటే ఏ పూట కష్టానికి ఆ పూట పువ్వుల్లో పెట్టి ప్రతిఫలం ముట్టచెప్పే ఈ కొలువే సుఖం' అనుకుంటారు. పెద్ద చెట్లని తమ పిల్లల పేర్లతో ముద్దుముద్దుగా పిల్చుకుంటారు. కొబ్బరి గెలలు దిగితే, 'మాధవుడు మనల్ని కనిపెట్టే ఉన్నాడు. మన బరువు బాధ్యతలు భుజాన వేసుకున్నాడు' లాంటి భాషణలు వారికి సామాన్యం. ఆవుకి శనగలు తినిపించి, అది అరచేతిని నాకుతుంటే ఆ స్పర్శని ఆనందంగా అనుభవిస్తారు. తొలకరి వానకి చూరుకింద తల పెడితే ఏడు నదుల్లో స్నానం చేసిన పుణ్యమెలాగో తార్కికంగా నిరూపిస్తారు. జీవితాన్ని జీవితంలా అనుభవించి హాయిగా వెళ్లిపోగలరు.

ఆదాయం కోసం చెరో ఊళ్లో ఉండడం కాదు, ఆదాయం లేకున్నా కలిసుండడంలోనే కలదు సుఖం అంటూ – 'మిథునం' నేటి మిథునాలకి ఉపదేశించిన దాంపత్యసారం అద్భుతం.

ఈ మిథునం అన్యోన్యత పెళ్లి పల్లకిలోనే మొదలైంది. అప్పదాసు తన మధుపర్కం కొంగుకి ముడేసి ఉన్న మూట విప్పి పిడికెడు వేరుశనక్కాయలిచ్చి – బావుంటాయి, తినమన్నాడు భార్యని. 'పంచుకు తినే రకం' అని గురి కుదిరిన బుచ్చిలక్ష్మి – తాము మొగుడూ పెళ్లాలన్న విషయం పెళ్లి పల్లకిలోనే మర్చిపోయింది. ఆ శనక్కాయల రుచి డెభై ఏళ్ల కాపురం తర్వాత కూడా ఇంకా నాలిక మీదే నిలిచిపోయిందామెకి. భర్తకి వండిపెట్టడానికీ, ఆయన్ని మీరని మన్నించడానికీ స్త్రీవాదం అడ్డు రాదామెకి. 'సీతమ్మ పెనిమిటీ సీరామచెంద్రుడూ ఆకాశ వాయదమ్మా ఆజానుబాహుడమ్మా' అన్న పాటలకే తప్ప ఆమె సంప్రదాయం భర్తను నువ్వనడానికి అడ్డురాదు. ఇన్ని కట్టెలెందుకూ అన్న భర్త ప్రశ్నకి బదులుగా, 'రేపు నువ్వు హరీ అంటే చితి పేర్చడానికి కావద్దూ' అనడానికి సంకోచించని పతివ్రత ఆమె. అది మోటు సరసమే ఐనా వారిది ఎనభయ్యో పడి అని మర్చిపోకూడదు. 'ఈ ఒక్క కట్టెకి ఇన్ని కట్టెలు కావాలా? సతీ సహగమనానికి సిద్ధమౌతున్నట్లుంది' అని – ఆ విసురు లోనూ భార్యకి పాతివ్రత్యాన్ని అంటగట్టగల నమ్మకం అప్పదాసు కామెపై ఉంది. ఐతే భార్య 'ఆ ద్రాక్షారం సమ్మంధం తప్పిపోయిందని' అడపాతడపా పడే బాధ – అంతటి నమ్మకపు కవచాన్నీ ఛేదిస్తే – అది కాస్త పురుషాహంకారం. ఆ మాట తనని ఉడికించడానికి మాత్రమేనని తెలియడమేమిటి, 'బుచ్చమ్మా! ఎంత చల్లటి మాట చెప్పావే' అంటూ హాయిగా ఊపిరి పీల్చాడాయన. అదే ఆఖరి మాట. చివరి శ్వాస. నయానికీ, భయానికీ తనమీదనే ఆధారపడ్డ భర్త చనిపోతే, 'నే ముందు పోతే పసుపు కుంకుమాలు మిగిలేవేమో కానీ ఆ జీవుడి అవస్థ మాటేమిటి – దేవుడా ఈ మనిషిని తీసికెళ్లు – ఆనక నా సంగతి చూడు – అని రోజూ దణ్ణం పెట్టుకునేదాన్ని' అంటుంది బుచ్చమ్మ. ప్రేమానుబంధం, పాతివ్రత్యాలలో ఉన్నత శిఖరాలకు అసలుసిసలు నిర్వచనమిది!

ఈ మధ్యలో వాళ్ల మధ్య సరసాలు, విరసాలు ఎన్నో.... ఎన్నెన్నో!

పళ్లు లేని పెళ్లానికి పళ్లున్న మగడు జామకాయ నమిలి గుజ్జు ఇచ్చాడు. నిమ్మకాయ కోస్తానంటే ఇట్టే మూపున ఎత్తుకుని అట్టే ఎత్తి కుదేశాడు. బుచ్చిలక్ష్మి తక్కువ తినలేదు. రుబ్బుతున్న కొబ్బరి పచ్చడిని – రుచి పేరిట భోజనానికి ముందే మొత్తం లాగించెయ్యగల మగణ్ణి – ఊరగాయ వంకన అటకెక్కించి నిచ్చెన లాగేసింది. ఉక్రోషంతో ఆయన అత్తింటిని దుయ్యబడితే – మాటకి మాట బదులిచ్చింది. కానీ ఆ తర్వాత అరటిచెట్టున కొసాకు కోసి తెచ్చి వేసి పిలిస్తే – ఆయన జిహ్వా ఆదిశేషుడిలా పడగలు విప్పింది. ఆనందంతో ఆమె చేతిలో అమృతరేఖని పొగిడితే – ఆమె సిగ్గుపడి నిరసించింది. 'తిట్లకి ఓరుస్తావు కానీ పొగడ్తకి ఓర్చలేవుకదా' అని ముచ్చట పడి, అగ్నిదేవుడిలా ఒళ్లంతా నోళ్లు చేసుకుని తృప్తిగా భోంచేశాడాయన.

పచ్చి కొబ్బరి ఆకులతో బూరాలు చేసి ఊదుకుంటూ ఒకరినొకరు తప్పుపట్టడం వారి రివాజు.

అదేపనిగా తన కిష్టమైన వంటకాల గురించి చెప్పే భర్తతో, 'వినీవినీ నా చెవులు చిల్లులు పడ్డాయి. పెట్టుకోవడానికి దుద్దుల్లేవు కానీ చిల్లులు మాత్రం మిగిలాయి' అని ఈసడించింది.

విసుగొచ్చి, 'నిన్ను వంపి నే చచ్చి ఉరుకుంటా' అన్న పెళ్లాంతో, 'నీకు జన్మరాహిత్యం తప్పదే బుచ్చీ, నేను వచ్చే

జన్మలో వేరే పిల్లని వెతుక్కోవాల్సిందే' అన్నాడాయన.

ఇక గొడవెలా పెరుగుతుంది? కొయ్య తిరగలిలో ధాన్యం విసురుకుంటూ తిట్టుకుంటారు.

వేపచెట్టు కింద వైకుంఠపాళి ఆడుతూ మోసాలు, మాటకి మాటలు.

మళ్లీ భార్య పేరంటానికి వెడితే కాసేపటికల్లా చేతికర్ర, వెలిగించిన లాంతరు పట్టుకుని భార్యకి తోడుగా తయారౌతాడాయన. 'క్షణం కూడా వదిలుండలేదు కొత్త పెళ్లి కొడకన్న' ఎగతాళికి, 'పొద్దు కూకితే దీనికి కన్ను కనబడదు' అని సంజాయిషీ. తిరుగు ప్రయాణంలో వాయినం శనగల కోసం హోరాహోరీ పోరాటం. వాళ్లు ఇల్లు చేరితే - 'పేరంటానికి వెళ్లిన సందడి మళ్లీ గూటికి చేరిందట. 'వెన్నెల కొబ్బరి తురిమి ఆరబోసినట్లుంది' అన్న ఆయన వర్ణనకి, 'దాంతో ఇప్పుడు కొబ్బరి లౌజు వెయ్యమంటావా. పొద్దోయింది - పడుకో' అంటూ ఆమె విసురు.

చివరి శ్వాసకి ఆ వెన్నెలే తెల్లటి వస్త్రంలా ఆయన దేహాన్ని నిలువెల్లా కప్పింది.

ఆద్యంతం తెలుగు భాషకి వన్నె తెచ్చిన, తెస్తున్న, తెచ్చే పద ప్రయోగాలు - తెలుగుతనానికి అద్దం పట్టే అలవాట్లు, ఆచారాలలో మచ్చుకి కొన్ని :

'నూనెలో ముంచి తీసిన ఎకులా ఉన్నాడు' ;

'స్నానం పూర్తి చేసి ఒంటిమీదే బట్టలు పిండుకుని' ;

'కర్వేపాకు - చెట్టు మీంచి చార్లో పడాలి' ;

'తత్వాలు పాడేటప్పుడు తంబూరా శృతిలా పచ్చడిలో కొత్తిమీర' ;

'ధప్పళం, దాంపత్యం మరిగినకొద్దీ రుచి' ;

'తొంభై ఏళ్లనాటి వెన్నుపూస కాస్తా శివుడి విల్లుమల్లే ఫుటుక్కుమంటుంది' ;

'వెండికొమ్ము చెంబుతో నెయ్యి' ;

'బులబులాగ్గా ఉండే పాతమట్టి' ;

'ఆటలో తొండి చేశాడు' ;

'తను లేకపోయినా ఆ యింట్లో - ఆయన వేసిన తేగల పాతరలా ఎన్ని జ్ఞాపకాలో!'

కథనశిల్పంలో ఆర్ద్రత సులభసాధ్యం కాదు. శ్రీరమణకది నల్లేరుపై బండి నడక అనుకోవాలి.

భార్య చీర మీద ఎండ పెట్టడంవల్లనే వడియాలకి రుచి అంటాడు అప్పదాసులోని భర్త. 'ఔను మరి - అది మన కేశవుడు పెట్టిన చీరండీ' అని కళ్లొత్తుకుంటుంది బుచ్చిలక్ష్మిలోని అమ్మ. 'అయిదుగురు బిడ్డల తల్లిని - ఏమనుకుంటున్నావో - కాకివేత కబురు పెడితే రెక్కలు కట్టుకు వాల్తారు. దర్జాగా పల్లకి ఎక్కించి తీసికెళ్తారు' అని భార్య సవాలు. 'కాకి కబురు అందుకుని ఐదుగురు పిల్లలూ రెక్కలు కట్టుకు వాలారు. పల్లకీ ఎక్కించి తీసికెళ్లారు తండ్రిని' అని రచయిత వ్యాఖ్య. 'ఘడియారంలో పెద్ద ముల్లు రాలిపోయింది. ఇహ నాకు క్షణాలు కదలవు' అన్న బుచ్చమ్మ వ్యాఖ్యలో వాల్మీకి వేదనే కాదు, విశిష్టతా ఉంది. 'లక్కా బంగారంలా కలిసిపోయాం. బంగారం హరించింది. ఇదిగో ఈ లక్కముద్ద మిగిలింది. ప్రమిద లేని వత్తి ఎన్నాళ్లుంటుంది! నా విస్తళ్ల అయిపోగానే నేనూ....' అన్న బుచ్చమ్మ సంతాపం పాఠకుల్ని కదిలించి కుదిపేస్తుంది.

రాతలో గొప్పతనాన్ని గీతలోకి మార్చడంలో 'వీరు సామాన్యులు కారు' అనిపించుకున్న బాపు - పాత్రల్నీ, వాతావరణాన్నీ అసామాన్యంగా కళ్లకి కట్టించడమేకాక - కథకి 'దస్తూరీతిలకం' కూడా దిద్దారు. 'ఎదురైనచో తన మద కరీంద్రము డిగ్గిన నాటి రాయల ప్రాభవం నేటికీ ఔచిత్యమై కొనసాగడం ముదావహం!

హృదయాల్ని కదిలించే ఈ విషాదాంత కథ దేవదాసు లాంటి ఓ విషాదగాథ కాదు.

నవరసభరితమై ఆద్యంతం కడుపుబ్బ నవ్వించే సభ్య సంస్కార ఉత్తమ సృజనాత్మక హాస్య రచన.

'హాస్యసంస్థాపనార్థాయ సంభవామి యుగేయుగే' అనిపించే శ్రీ ఛానెల్ నుంచి వచ్చిన ఓ అద్భుత కథ!

శ్రీరమణకి అభివందనాలు!

- వసుంధర

జూన్ 6, 2011

హైదరాబాదు

అందరం మెచ్చిన 'మిథునం'

1997 ఆగస్టు 21.

బాపుగారి దగ్గర నుంచి ఒక భారీ కవరు వచ్చింది.

ఏమైనా నచ్చితే అందరితో పంచుకోవటం బాపుగారి సహృదయత, ఉదారత, అలవాటు.

కథలో, బొమ్మలో, కార్టూన్లో నచ్చినవి కాపీలు పంపించి ఉంటారు అనుకొంటూ ఉత్సుకతతో కవరు తెరిచాను. బాపుగారి చేవ్రాతలో చాలా కాగితాలున్నాయి. ఏదో పెద్ద ఉత్తరం వ్రాసినట్టున్నారేమిటని సందేహిస్తూ చదవటం మొదలు బెట్టాను.

ఉత్తరం చిన్నదే – ఒక పేజీ కూడా పూర్తిగా లేదు.

"ఈ మధ్య శ్రీరమణగారు 'మిథునం' అని ఒక చక్కని కథ వ్రాశారు. కథ నాకు బాగా నచ్చింది. అందుకని నాచేతితో కథ మొత్తాన్ని తిరగవ్రాసుకొన్నాను. మీరు చదువుతారని పంపిస్తున్నాను. ఈ కథ చదివాక, మీకు కూడా కళ్ళూ, గుండె ఆనందంతో చెమరిస్తే, ఆ ఆనందాన్ని అందరితో పంచుకోండి"

ఆ ఉత్తరంతోపాటు, 26 కాగితాలలో, బాపు రాతలో 'మిథునం' కథ.

బాపుగారు శ్రీరమణగారి కథల్ని నాకు పంపటం అది మొదటిసారి కాదు.

అంతకుముందొకసారి బంగారు మురుగు, వరహాల బావి, తేనెలో చీమ, ధనలక్ష్మి – నాలుగు కథలు ఒకేసారి పంపించారు. కాకపోతే అవి పత్రికలలో వచ్చిన వాటికి జిరాక్స్ కాపీలు.

ఇలా చేతిరాతలో లేవు. అందుచేత ఆశ్చర్యం వేసింది.

బాపుగారు తెలుగు సాహిత్యాన్ని బాగా చదువుతారు.

తెలుగులో వచ్చిన చాలా గొప్ప కథలు వాటి ప్రథమ ముద్రణలో బాపు బొమ్మలతో అలంకారం చేసినవే! లేకపోతే అవి సంకలనాలుగా వచ్చినప్పుడైనా ఆయన బొమ్మలు వేసినవే!

గొప్ప కథలు, మంచి కథలు, చెత్త కథలు అన్నీ ఆయన శ్రద్ధగానే చదువుతారు. (కొన్ని కథలకు బొమ్మలు వేసినప్పుడు బాపుగారు తీసుకొనే పారితోషికం బొమ్మ వేసినందుకు కాదు, కథ చదివినందుకు అని పాత జోకు).

అలాంటి బాపుగారు ఇంతగా నచ్చింది అని చెప్తున్నారంటే సహజంగానే ఈ కథ మీద నా అంచనా చాలా పెరిగింది.

అప్పటికే బంగారు ముురుగు, ధనలక్ష్మిల తరువాత శ్రీరమణగారి కథలపై గొప్ప అంచనా ఉంది. తెలుగులో వచ్చిన గొప్ప కథల జాబితాలో ఆ రెండు కథలు ఉంటాయని నా నమ్మకం.

శ్రీరమణగారి కథలు మనపై బలంగా ముద్ర వేసుకోవటానికి ముఖ్యంగా నాలుగు కారణాలున్నాయని నేననుకుంటాను.

మొదటిది : వస్తుబలం

రెండు : వాతావరణ కల్పన

మూడు : కథ చెప్పే ఒడుపు, భాషను వాడుకొనే విధం

నాలుగు : మనలో చాలామంది గతస్మృతులని గుర్తుచేసుకొని, గతించిన ఒక కాలాన్ని మళ్ళీ పట్టుకోడానికి పడే ఆరాటాన్ని తాకడం

ఆ కారణంగానే చాలా ఉత్సాహంగా 'మిథునం' కథ చదవటం మొదలు బెట్టాను.

ఇప్పటికీ ఆ సాయంకాలం నాకు బాగా గుర్తు!

బీవర్‌క్రీక్‌లో మా ఇంట్లో నా కార్నర్ సీటులో కూర్చుని నేను ఆ కథ చదువుకుంటున్నాను.

అరుణ పక్కనే కూర్చొని ఇంకేదో పుస్తకం చదువుకుంటోంది.

అప్పదాసు, బుచ్చిలక్ష్మిల సంభాషణలు చదువుతూ నవ్వుకొంటున్నాను – అప్పుడప్పుడూ పైకే నవ్వుతున్నాను.

అరుణ అప్పుడప్పుడూ తన పుస్తకంలోంచి తలెత్తి చూస్తూంది.

ఉన్నట్టుండి ఒక్కసారి నా మూడ్ మారిపోయింది. నవ్వు మాయమయ్యింది. చేతిలో కాగితాలబొత్తి మూసేసి, తల పక్కకు తిప్పుకున్నాను. కంట్లో ఏదో పడింది. గొంతులో కూడా. గుండె పట్టేసింది.

ఏదో జరిగిందని అరుణకు తెలిసింది. పుస్తకం మూసేసి నావంక ప్రశ్నార్థకంగా చూసింది.

నోరు విప్పటానికి నాకు ధైర్యం చాలలేదు. మాటలు సరిగా రావని తెలుసు.

ఏం లేదన్నట్టుగా తల ఊపి మళ్ళీ కథ చదవటం మొదలు బెట్టాను.

కాసేపటికి కథ పూర్తయ్యింది.

ఆఖరు సన్నివేశంలో బుచ్చిలక్ష్మి చెప్పిన మాటల్ని జీర్ణం చేసుకోవడానికి ప్రయత్నిస్తూ అలాగే కూర్చుండి పోయాను.

నెమ్మదిగా సర్దుకొని, "బాపుగారు శ్రీరమణగారి కొత్త కథ పంపించారు" అని అరుణకు ఇచ్చాను.

కాసేపటికి తన పరిస్థితీ అదే!

తాను చదవటం ఐన తరువాత నేను తీసుకొని మళ్ళీ చదివాను. మళ్ళీ అవే ఉద్వేగాలు!

వెంటనే, కృతజ్ఞతలు చెప్పటానికి బాపుగారికి ఫోన్ చేశాను.

ముళ్ళపూడి వెంకటరమణగారు అక్కడే ఉన్నారు.

ఇద్దరితోనూ మాట్లాడాను.

"ఎంత బాగా రాశాడండీ. ఎక్కడా అక్షరం పొల్లు పోకుండా, ఒక్క మాట కూడా అనవసరంగా లేకుండా, శిల్పం చెక్కినట్టు చెక్కాడండీ కథను" అన్నారు రమణగారు.

ఫోన్లోకి తలూపాను.

(ఈ కథ స్థాయికి తగ్గ బొమ్మ వేయటం తనకు కుదరలేదని, అందుకే కథను తనచేత్తో తిరగరాసుకొన్నాననీ బాపు

వేరే సందర్భంలో వ్రాశారు).

బాపుగారు చెప్పినట్లుగానే నా కళ్ళూ, గుండె ఆనందంతో చెమర్చాయి.

ఆయన ఆదేశాన్ననుసరించి ఆ కథను బాపు రాతలో వందలాదిమందితో పంచుకొనే అదృష్టం నాకు పట్టింది.

తెలుగునాట ప్రచురింపబడకముందే, ఈ కథను అమెరికాలో తెలుగు సాహిత్యప్రియులు విరివిగా చదివారు.

అప్పటి ఇంటర్నెట్ తెలుగు సాహిత్యవేదికలలో చర్చించుకొన్నారు.

బాపు దస్తూరీ తిలకం ఒక ఎత్తు అయితే, ఈ కథకు పాఠకులు, అభిమానులు పట్టిన నీరాజనాలు మరో ఎత్తు!

కథగా 'మిథునం'కు వచ్చిన స్పందన తెలుగులో ఇంకే కథకూ రాలేదేమో!

'మిథునం' కథ 1997 నవంబరులో ఆంధ్రభూమి వారపత్రికలో నాలుగు వారాలపాటు సీరియల్‌గా ప్రచురితమయ్యింది. మరో మూడు నెలల తర్వాత, 1998 ఫిబ్రవరిలో 'రచన' మాసపత్రిక ఈ కథకు బాపుగారు వేసిన వర్ణచిత్రం ముఖపత్రంగా అలంకరించుకొని, కథ మొత్తాన్నీ బాపు రాతలోనే ప్రచురించింది.

పాఠకుల నుంచి గొప్ప స్పందన లభించింది.

కొన్నాళ్ళ తర్వాత (మే, 2000) మళ్ళీ - అపూర్వంగా - ఆ కథ ఒక్కటే పూర్తి సంచికగా 'రచన' మాసపత్రిక వచ్చింది.

2000 నవంబరులో మొదటిసారిగా 'మిథునం - శ్రీరమణ కథలు' ఎనిమిది కథల సంపుటంగా నవోదయ ప్రచురించింది. ఈ సంపుటం ఎప్పుడో పదివేల కాపీల సంఖ్యను చేరింది. దీనిలో కొన్ని కథలు 'మిథున' పేర కన్నడంలో సంకలనంగా వచ్చాయి.

శ్రీయుతులు కె. చంద్రహాస, కె.కె. మొహాపాత్ర 'Mithunam and Other Stories' పేర ఈ కథల ఆంగ్లానువాదాన్ని ఈమధ్యే ప్రచురించారు.

అధికారికంగానో, అనధికారికంగానో, ఇంటర్నెట్‌లో ఈ కథ చాలా చోట్ల ప్రచురితమయ్యింది. ఇప్పటికీ బాపురాతలో ఉన్న జిరాక్స్ కాపీలు, పిడిఎఫ్ కాపీలు బట్వాడా అవుతూ చలామణిలోనే ఉన్నాయి.

1997లో భారతీయ భాషలలో వచ్చిన మేటి కథల సంకలనం 'Katha-97'లో 'మిథునం' చోటుచేసుకొంది (కల్లూరి శ్యామలగారు ఆ కథని ఆంగ్లంలోకి అనువదించారు). దాన్ని చదివిన ప్రముఖ మళయాళ రచయిత, జ్ఞానపీఠ అవార్డు గ్రహీత, చలన చిత్ర దర్శకుడు ఎం.టి. వాసుదేవన్ నాయర్ 'ఒరు చెరు పుంజిరి' (A Slender Smile) పేరుతో మళయాళంలో సినిమా తీశారు. 'మిథునం'లో ఉన్న స్వారస్యాన్ని పూర్తిగా పట్టుకోలేదు అనిపించినా, ఈ చిత్రానికి రాష్ట్రీయ, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలలో అవార్డులూ, ప్రశంసలూ వచ్చాయి.

తమిళంలోనూ, తెలుగులోనూ ఈ కథని సినిమాగా తీద్దామని చాలామంది ప్రయత్నించటం నాకు తెలుసు. (కథలో ఒక ముఖ్య సన్నివేశాన్ని 'పెళ్ళైన కొత్తలో' అనే సినిమాలో కాపీ కొట్టిన విషయం పక్కన పెడదాం).

'మిథునం' కథ శ్రవణరూపకంగానూ వచ్చిందని విన్నాను.

ఈ కథా సంపుటాన్ని భారీసంఖ్యలో కొనుక్కొని కొందరు తమ సన్నిహితులకు ఇచ్చి చదివించటం తెలుసు.

గత ఆరు నెలలలోనే రెండుసార్లు - ఒక షష్టిపూర్తి సందర్భంలోనూ, ఒక గృహప్రవేశం సందర్భంలోనూ - ఈ కథనొక్కదాన్నే చిన్న పొత్తంగా అచ్చువేసి, ఆహూతులందరకూ పంచిపెట్టటమూ నాకు తెలుసు.

మళ్ళీ ఇప్పుడు ఇలా!

'మిథునం' కథ వ్రాసి పధ్నాలుగేళ్ళు దాటినా, ఈరోజుకీ చర్చింపబడుతున్న ఈ కథ ఇప్పటికి కనీసం లక్ష ప్రతులైనా ప్రచురింపబడి ఉంటుందని అంచనా!


- జంపాల చౌదరి

చికాగో
అక్టోబరు 17, 2011

శ్రీరాం

మిథునం

శ్రీరమణ



అప్పటికే పొద్దువాటారింది.
పెరట్లో వండేసిన సరుగుడు
పేళ్లు ఓమూల పొందికగా
పేర్చి తడవకుండా తాటాకులు
కప్పి, మిగిలిన చితుకులు
ఏరుతూ వంగి లేచి ఆయాస
పడుతోంది బుచ్చిలక్ష్మి.

ఆమెను వెతుక్కుంటూ దగ్గరగా
వచ్చి వెనక చేతులు కట్టుకుని
అంత కాసేపు ఆసక్తిగా
గమనించి "_ఏం
చేస్తావే ఇన్ని కట్టెలూ...?" అన్నాడు
అప్పదాసు దీర్ఘాలు తీస్తూ.

ఆవిడ చురుక్కున ఒక చూపు చూసి "రేపు నువ్వు హరీ అంటే చితి పేర్చడానికి కావద్దూ..." అన్నది అదే శృతిలో దీర్ఘం తీస్తూ –

ఆయన ఏమాత్రం చలించక పోగా పైగా నవ్వి – "హరిని దుంపతెగా – నీ కెంత ముందుచూపే ముసలి ఘటమా...." అని అటుగా వెళ్తున్న నన్ను పిలిచి

"చూశావురా మా అత్తయ్య పాతివ్రత్యం! సతీసహగమనానికి సిద్ధమవుతోంది
తెల్సిపోతోంది - లేకపోతే యీ ఒక్క కట్టెకి యిన్ని కట్టెలు కావాలిట...?" అన్నాడు
తెరలు తెరలుగా నవ్వుతూ. ఆ మాటకు నాకూ నవ్వొచ్చింది. ఆవిడ పటపట తెల్లని పళ్ళు
కొరకబోయి పెదవితో నాలిక్కరుచుకుంది. భారంగా మెటికలు విరిచి అదీ
కటకటమనకపోతే ఉక్రోషం ఆపుకోలేక "అబ్బో! పరిహాసకం తక్కువేం లేదు
బోడి చమత్కారానికి మాత్రం లోటు లేదు.. ఒక నగనా - ఒక నట్రానా -
కోరని కోర్కె అరవయ్యేళ్లు అయింది. ఒక ముచ్చటా అచ్చటా - ఒక కొత్తచీరా
ఒకరు పోయారనా - ఒక తీర్థమా ఒక క్షేత్రమా -" ఆవిడ స్వరం గమకం తగ్గి
గద్గదమైంది.

మామయ్య నవ్వాపకట్టేసి ఒక్క అడుగు వెనక్కి వేశాడు.

"అలా నీ తరువాత ఇలా అఘోరించింది గాని ఆ దిక్కారం సమ్మంధమే
కుదిరితే ఒంటి బంగారం, ఆరు జతల గాజులు, చంద్రహారం పెడతామన్నారు.
నాలో కష్టం వద్దన్నారు... దేనికైనా పెట్టిపుట్టి వుండాలి. ఇప్పుడేమనుకుని ఏం లాభం-"

అత్తయ్య 'దిక్కారం' అని మొదలు పెట్టగానే మామయ్య వెనక్కి తిరిగి
పడుంగుకం మూలంచి కిలో మువ్వలు తీసి ఒక్కసారి దులిపి కుడిభుజం మీద వేసుకుని
తొణకకా బెణకకా లేకుండా తాపీగా ఇంటివైపు కదిలాడు. పొడుగాటి తన నీడను
నేలమీద కొడుతూ లాక్కుంటూ ఇంట్లోకి వెళ్లిపోయాడు అప్పుదాసుగారు.

నేను అనుకోకుండా ఇరుకున పడ్డాను. ఎల్లా బయట పడాలో తోచక
అక్కడే నిలబడ్డాను.

"ఏమ్లుందిరా యిక్కడ బొమ్మలాగ? మొగుడూ పెళ్ళాలన్నాక అనేకం
అనుకుంటాం - దానికి నువ్వు పళ్ళన్నీ యికిలించాలా .... ఒన్నవెడ్డ ఉండాల్సింది....
చూసేవురా సంబడం యిహాపో" అని నన్ను అత్తయ్య గదిమింది.

ఓ పిచ్చి చూపు చూసి పరుగెత్తాను.

*

ఊరి నడిబొడ్డున విశాలమైన స్థలం - చుట్టూ ఎత్తుగా పెరిగిన చెట్లు-
అందులో గన్నేరులూ గోరింటలూ మునిగోరింటలూ రేకంటా గచ్చపొదలూ
మధ్య మధ్యన ఎత్తుగా నిలబడి పహరా కాస్తున్న సిపాయిల్లా తాటిచెట్లు-

నాటి తోటలకు తేనెపట్లూ మొక్కల్లో కోకిలగూళ్లూ వుండేవి. కంచెకి ఎర్రగన్నేరుపూలూ కాశీరత్నాలూ శంఖుపూలతీగెలూ పూలబుట్టలతీగెలూ చిత్రవర్ణాలా అల్లుకుని పచ్చటి గోడకి రంగవల్లులు దిద్దినట్లుండేది.

ఆ పచ్చటి ప్రాకారం మధ్య చిన్న బంతిదూరం పెంకుటిల్లు - కొండపల్లి బొమ్మరిల్లులా కొలను మధ్య తామర మొగ్గలా వుండేది. ఆ ఇంట్లో మనుషులు ఇద్దరే అయినా వీధి బయట ఎప్పుడూ సందడిగా వుండేది. ఆ ఇంటివాళ్లు సయ్యానా అత్తయ్యా మామయ్యా కొడుకూ నాకు తెలిసిన వరసలు.

అప్పటిదాకా ఇల్లంటే అందరికీ సరదా. పండుగతో సమానం. ఎవరైనా ఇంటికి వెళితే సుబ్బయ్యగారికి ముక్తసరిగా మాట్లాడం పనిలేదు. ఆయన మెట్టుదిగి ఎక్కడికీ వచ్చేవాడు కాదు. చాలా నిక్కచ్చైన మనిషి. నన్ను మాత్రం అంత తేలికగా తన కొంపకి రానిస్తాడా! పచ్చటి పెరటిలోకి పాడిపశువుకి పొత్తు కుదరదని అక్కడే దూరంగానే మా పాలవాళ్ళు పెట్టారు. పాలచెంబుతో దర్జాగా రెండుపూటలా వెళ్లేవాళ్లే. రోజులు ఇంకో నాలుగురోజులు అక్కడే బాధ్యం చూడ్డానికి, వాళ్ల తిట్టినా కొట్టినా వెళ్లకుండా వుండలేకపోయేవాళ్లే. అక్కడ దొరికే వినోదం ముందు ఆ తిట్లు బలాదూర్.

"అప్పటికి ఎన్నాళ్లైనా పెళ్ళిళ్లేదిటుంది. పై ఇద్దరు కొడుకులూ అరవయ్యోపడిలోకి వచ్చారు. నూరేళ్ళు మంచి చేసిన పెళ్లికూడా వున్నారు. కంటి చూపు కరగలేదు. పంటి పదును తరగలేదు" అని వారి అరుగుల మీద అనుకుంటూ వుండేవాళ్లు.

"హాయిగా ఐదుగురు కొడుకులు - అందరూ సంపాదించుకుంటూ వృద్ధిలోకి వస్తున్నారు. మనవళ్లు మనవరాళ్లు - తెగ తంపరగా వున్నారు. పోనీ వీళ్ళని పట్టించుకోని వాళ్లా అంటే అదీ కాదు. ఈ వయస్సులో మంచి పనులు కొందరూ ఒక్కరు వంటరిగా వుండలేకపోతే ఒకొరి దగ్గర రెండు నెలలున్నా ఏమాత్రం జరిగిపోతుంది. ఏమిటో బాధ్యం" అని మా అమ్మ అప్పుడప్పుడు నాన్నతో అనేది.

"బాధ్యం అని నువ్వనుకుంటున్నావ్. 'ఎవరి మంచి బతుకులు వారివి. ఎంత కొడుకులైతే మాత్రం - అక్కరగా ఇంకొక్కరిమీద ఆధారపడకూడదు. అయినా అంత దూరం రెచ్చి - కొడుకుల ఎక్కడ ప్రపంచమో అక్కడ -' అని మా మామయ్య అంటాడు" అనేవాడు మా నాన్న.

నేను పుట్టి బుద్ధెరిగి పదిహేనేళ్లు - నేటికీ అంతోస్త్రం - పైన ఎర్రటి కోటేశ్వర్లు తప్ప బంతిరంగా బట్టకట్టుకుంటే మామయ్యా ఎప్పుడూ వుండలేదనే నేను. అత్తయ్యా కొనసాగి

చీరకట్టుకుని ముక్కుకి ఎర్రరాయి బేసరి కళ్ళకి కాటుకపెట్టుకొని అందంగా
వయసు వచ్చిన కోడలిలా వుండేది.

మావయ్య మాత్రం – "మన ఇంటికి చీరకట్టి వస్తున్నావే అమ్మా" అని
కొడుకొక్కడైనా తల్లి తనంత పొంగిపోయేవాడు.

వాళ్ళ అబ్బాయిల పేర్లు తమాషాగా వుంటాయి. కృష్ణ కేశవ గోవింద మాధవ
నారాయణా – వద్దన్నా – ఆ పేర్లెందుకు మావయ్యా? అని నేనడిగితే – నవ్వి –
'మొదటి వాడికి కృష్ణ అని ముద్దుగా పెట్టి – ఏవాడి తిరకాసంతా ఇంకోడు – ఆ
అత్తయ్య వైపు చూస్తే ఆడదానా పుట్టపోయి తేరగా వుందని అనుమానం వచ్చింది.
ఇక ఏదైనా పేర్లకోసం ఎక్కడ వెతుకుతాంలే అని భగవంతుడి మీద భారం వేసి
కేశవ నారాయణ అనుకున్నా –"
"నా బిడ్డలు వెర్రి పుచ్చులు కాదు. రత్నమాణిక్యాలు" ముసిముసిగా నిష్ఠూరమాడేది
అత్తయ్య.

*

వాళ్ళ బావి గిలకరాట్నంతో అరుణోదయం మొదలయ్యేది. అప్పటినుంచే కేశవనారాయణ
శ్రీసూక్తం పురుషసూక్తం నమకచమకాలూ వల్లిస్తూ – భక్తితో నీళ్ళతోడి తలమీద
దిమ్మరించుకుంటూ రెండు ఘంటలసేపు స్నానం చేసేవాడు.

అంతసేపూ మువ్వలక్క "– సీతమ్మ పెనిమిటి శ్రీరామచంద్రుడా
ఆకలి తోయమన్నా – ఆజానుబాహుడన్నా – చూడగ అబ్బాయి 'అరవిందనేత్రుడన్నా'"
అని పాడుకుంటూ చెప్పవాడుల్లా తలంటూ సన్నటి కొబ్బరాకుల్ని నీళ్ళ నడిచిన్న
కోసిన పూసిన మొగ్గల్ని పరిమళిస్తున్న పెరడంతా తిరిగేది. అక్కడక్కడ ఆగి ఏ మందారన్నో
మంకెన్ననో తుంచి తల తురుముకునేది. వచ్చిన పక్కింటివాళ్ళు కంటపడితే
భయంతో పత్రి కొంచెం కొంత మాటివేసేది. రత్నాలవంటి కొబ్బరి బొండాలనీ, మట్టిన్ని
ఏ పక్కన జమ చేసేది. పెరడంటే అదే పెరడు. కాలుపెడితే కన్నులపండుగ్గా
వుంటుంది. ఆ వయస్సులో ఆ ఇంటికి దణ్ణం పెట్టాలనిపించేది "అ మావయ్య మెచ్చుకునేవాడు
బొట్టుకి అంత పూసుకున్నట్టు ఎప్పుడూ ఉదకి తడిసి చూసి అందరూ అదే చెప్పే
అప్పుడే పట్టులంగా పిల్లలు పాట పాడుతూ; పాటవరుస అల్లం తోసుకుంటూ,
కందిపప్పు – ఇంకొందరు మెరక మీద వంటలు చేస్తూ – కంచెవారగా కొర
చేర బొండ కంచెన పడి కోసుకున్నా కాయల కోసేవి.

కొబ్బరి నీళ్ళు అడగని వారం చెట్లూ, ముందు ఏ మూల వుండేవి. దబ్బ

నిమ్మ పక్క పక్కనే వున్న అంటే గుట్టినట్టు తొడతొడుక్కులా వుంటే - కొరకు మడుగు
గుట్ట మీద నాటిన గుబ్బ పిట్టల్లా వుండేవి. గుబురుగా ఘుమ ఘుమలాడుతూ
విస్తరించిన కర్వేప వంటింటి గుమ్మం పక్కనే సదా అందుబాటులో వుండేది.
నేల మీద చుట్టుగా అల్లుకున్న గుమ్మడి పాదు అప్పుడే పూతకి వచ్చిన నేతపాద్ని
గుర్తుచేసేది. ఇత్తెక్కిన ఆనపాదు ఆసాంతం అల్లుకుని కప్పుని కప్పేసినప్పుడు ఆ
ఆనపకాయల్ని అర్థం కాదు! దొడ్డిగుమ్మం ఎదురుగా తులసి కోట - కోటలో
కొలువైన తులసమ్మ కోటచుట్టూ పలురకాలుగా మందారాలు మంకెనలూ
కనకాంబరాలూ కనకా మల్లెలూ నిలబడి వుండేవి. కోట మీద వేసిన చెట్లు ప్రాకనీ
ఎదురింటి అటూ ఇటూ కోట స్తంభాల్లా రెండు కొబ్బరి చెట్లు - నాచ మామిడి చెట్టు
దవనం మరువం చేమంతి చెట్లు స్తంభాలకు పచ్చగా కెంపులా పాకిన పాన్పులు
తొడిగినట్టుండేది.

కొబ్బరి ఆకులు అంతెత్తుగా కనుగొని కోటకి వచ్చిని ప్రవేశద్వారంలా
కనిపించేది. పారిజాతం ఐతే ముంగమ్మ కొమ్మ నిండేది.

మామయ్య మన్ని గున్న గుంతల ఆరి బాగుచేస్తు మరింత - "అమ్మా
నువ్వే అవస్థం వచ్చినట్లు పూలు కోయిలా కోసేయకు. అవతే నేను ఆడ. నమ్మరేం"
అని అరిచేవాడు.

ఒక వరసలో అరటి చెట్లు నాటి అల్లుకుని తమలపాకు తీగల
అల్లుకుని కరువు పెరటంతా ఆకులా వుండేవి.

"వెరీ. నువ్వు నాట జాతికి పాకు. ఆ ఆకులన్నీ పచ్చగానే వుంటాయి - ఆకర్
తమలపాకు పచ్చగానా అన్నపాకు తెంపుగాటికి చుట్టుకుపోతవి. నకనత్త ఐతే)
పెడకపకూడా వచ్చింది" అంటూ ఇల్లా ఇంక మీద రాధ వదిలేవాడు. అత్తయ్య
ఆ మాటలు పట్టించుకోకుండా "ఇదిగో కింద పాదుగున జామాలు పెండుగా
చూసేవా దిగవేళ్లాడుతున్నాయి. దానప్రాంతంలా ఉంటే! దిష్టి కొడుతు పెట్టాలండే - తప్పదు"
మావాడు అంటు ఎని పని ఆపి "నువ్వు గుర్తాడ్డుగా వన విహారం చేస్తున్నట్లుగా - ఇంకే
దిష్టి కొడుతు దేనికీ - వండక -" అని ఇల్లా గుంతల అంటున్నాడు.

"మరి దిష్టి కొడుత కోక ఏమవుతుంది! రాక్షసుడి చేతుల్లో పడి లంకలో
సీతమ్మలా అయిపోయాదని అన్నప్పుడు బావికి దీపం పెట్టినట్లు వుండేది"
అత్తయ్య వినుకుని ఎని కంగు కోకుండా స్వగతంగా అంటే "ఆ గచ్చ పాదులాగ్గని

వెళ్లారా ఏమిటే – దేనికైనా చప్పుడవుతోంది" అని తర్కం చేసి – స్నానం పూర్తి చేసి
ఒంటిమీదే బట్టలు పిండుకుని "నా ఉషస్సు సాధనక్రమం. ఇన్నాళ్టికి సహస్ర
సుమాభిషేకం పూర్తయింది" అనుకుంటూ బావిగట్టు మీద కూలబడ్డాడు మామయ్య.
"తానే ఆ నాదస్వరం కూడా ఉంటే అనుకోలేదా – చుక్కలు కూడా తరుముతాయి..."
అని ఆవిడ సాగదీస్తే –

"ఇవాళ్టికి స్వస్తి... ఇప్పటికే ఆలస్యం అయిపోయింది"

"దేనికీ ఆలస్యం! నువ్వేమన్నా నౌకరీ వెలగబెడుతున్నావా...?" అంటూ చేతిలో
జావగిన్నె ఎత్తుకుంటూ వచ్చింది అత్తయ్య.

"ఇదంత నౌకరీ కదటే – పొద్దుపొడవకముందే పద్యాలకల్పనాకి ఆ పూట
పుస్తకాల్లోపెట్టి ప్రతిక్షణం ముట్టచెప్పి కొలువులా పని చెయ్యడం ఎంత సుఖం?"

"ఇవి నువ్వు రోజూ చదివే దండకమే గాని ... ఇదిగో జావగిన్నె – చల్లారిపోతుంది
కాస్త నమిలిపెట్టు" అని భర్త చేతికి అందిచ్చింది.

"అదేమిటి! పళ్లూడినంత మాత్రాన చాదస్తం పోతుందా! తలవాడుకైన
తెలుగువాడూ అన్నారందుకే –" అంటూ జావగిన్నె నోటికి పట్టించి, కొరికిన ముక్క
నములుతూ – "చూశావుగా – కష్టం వుంటుంది – కొరికినవి పూర్తిగా నమిలినవి వుంటాయి
పన్నులు పోయినాక" అల్లుడింకా ముక్క కొరికి "దంతాలు పోయినా బతికేవా ప్రాణం
దక్కాలా పోతుందా కొరికి – ఇంతకంటే గొప్పదేంటి ఎక్కడ దొరుకుతుంది –?"
"ఏదీ సజ్జ... చాలా చాలా చెప్పి మొత్తం మరికొంచెం పెడతావు..."
అత్తయ్య నోటికి అభయ హస్తం చూపి కింద పడద్దని సూచించి – చివరి
విడతగా ముక్క నమిలి అత్తయ్య నోటికి అందిచ్చాడు.

ఆవిడ కుడిచేయి జావ గిన్నె చప్పరిస్తుంటే ఆయన విశ్రాంతిగా
బావిగట్టుకి జేరబడి – "సత్సంగత్వే నిస్సంగత్వం – మంచితోడూ మంచినీడా"
అనుకున్నాడు.

*

సూర్యుడు కిరణాలు సెరచి కొబ్బరి చెట్లల్లోకి నడిచాడు. ఆవిడ
అనుసరించింది. అప్పటికే తలుపు తెరచి తొంగి చూస్తూ – ఆకుల్ని ప్రతిరోజు
గమనిస్తూ, కొన్ని కొమ్మల్ని సరిచేస్తూ అంటి కుదురు తిరిగాడు.

పెద్దచెట్లని పిల్లచెట్లతో ముద్దుముద్దుగా పిలుచుకునే వాళ్లు.
నిమ్మచెట్టుకి కింద పడితే "ఆకుకి కష్టం" ఆకు ఆకునా పిండి తొడిగాడు.

పెద్దరికం వచ్చేసింది" అని లోనికి పోయిందామె.

కొబ్బరి సెగ తగిలితే — "మానవుడు ఎవర్ని కనిపెట్టి వున్నాడో — మన బరువు బాధ్యతలు వాడు ఒడిన వేసుకున్నాడు చూడు ...."

మామిడి పూత పూస్తే "గొలుసులు ఆ పెద్ద ఘటాన్ని మర్చిపోతేనే — మనల్ని ఓ కొప్పు కొప్పనంటున్నాడో —" అనుకుంటూ పొద్దుపొద్దున తలుచుకుని ఆనంద పడేవాళ్లు.

ఆ పూటకి కొనవచ్చిన కూరలు గురించి తర్కంగా ఆలోచించి ఓ నిర్ణయానికి వచ్చారు మామయ్య.

నేను అరటికాయలు అనవసరం వండి పులుసు మీద ఉంటారు చెప్పాడు "పది కాయకూరలేదు పప్పులో వేసుకో — ఇవిగో పది కొత్తిమీర రెమ్మలు — చేసుకో తెలుసా — వంకాయ వచ్చింది — నిన్న కోసిన ఆకు మూడు వంకాయలు వున్నాయి కద — ఇప్పటికి వాడేసింది వడిన వంకాయ సీస్వం... ఆ కొత్తిమీర అందులో వినియోగించు. కర్వేపాకు అప్పటికప్పుడు దూసి వెయ్ — చెట్టునుంచి చూడుగా పడాలి." అది గుర్తుంచుకో —" మామయ్య గంభీరంగా చెబుతూంటే అత్తయ్య వెనక నుంచి వెటకారంగా చేతులు తిప్పుతూ ఒక్కొక్కటే పది అంటుంది.
"ఇదిగో! వుందిక చూ అని కొత్తిమీర పూర్తిగా దూడమేతగా వేసెయ్యకు. వంకాయ బజ్జీ పచ్చడిలో — తర్వాత పోపేటప్పుడు తాంబూలం నృత్యం కొత్తిమీర వుండాలనే పద్ధతికి అసలు వాసనన్నీ మింగెయ్యకూడదు — వెటకారం వద్దు — కావాలంటే నా ఒక్కటికి వేరే ప్రమాణం వుంది"

ఇద్దరూ నిమ్మచెట్టు నీడకి వచ్చారు. నిమ్మపండు కోయబోతే అందలేదు. మామయ్య ఒక్కడే మీద కోసి తుప్పని నడుము కి బిగించి "బుజ్జీ — అందుకో" అంటూ ఆనందం ఉప్పొంగి పోనేలా మురిపెంగా పట్టుకున్నాడు.
అత్తయ్య పండు కోయగానే జారెన వదిలేసి నిటారుగా నిలబడ్డాడు మామయ్య దగ్గరికి వచ్చినప్పుడు ఘల్లున అందెల మోత 'బుజ్జి నా దేవతా' అన్నట్టే ఉన్నట్టుగా వినిపించాయి. నేను జారిన కొంగు తుండుని దులిపి ఒడిన వేసుకుంటూ "బుజ్జిన బిడ్డ దూరంత బరువున్నావే బుజ్జీ! రాజకుమారిలాగా ఏడుమల్లెల ఎత్తు వుంటావనుకుని నక్కకి తుంచిన పని పెట్టుకున్నా." అన్నాడు.
ఆవిడ సతికిల పడి ఆపసోపాలు పడుతూనే "పోగా పోగా పైకి ద్దొ బరువనే —

వయసుడిగిపోయాక – అంతేమరి – పైగా ఆడదాతోక మద్దెల మాద పడ్డట్టు....."
మూలుగుతూ లేవబోతుంటే మామయ్య సాయపడబోతే విదిల్చి
"నీవల్లనే పడిపోయిన్... కష్టపెట్టి సౌఖ్యం... ఇంతకింత అనుభవిస్తావ్." మెల్లగా లేచి
ఊడదీసుకున్న చీరని చుట్టుకుని తిట్టుకుంటూ కుంటూ బావివైపు కదిలింది.
అంతలో ఉన్నట్టుండి బావికాడకి చప్పుడయ్యేసరికి మామయ్య బావివైపు చూశాడు.
"నేనే.... అత్తయ్యకి సాయం చేద్దామని ...." నీళ్ళు నమిలాను

మామయ్య అగ్గిరాముడై పోయాడు.

"ఒరే అతిప్పుల వెధవా! తోక ముక్కలా నా కొంపలుట్టు తెలుసుకోవేరా!
నువ్వెప్పుడు దిగబడిచావురా" అన్నాడు ఆవేశంగా.

"పంకియ బజ్జీ పచ్చడి దగ్గర" అన్నాను వినయంగా.

"ఓరి ఒరే! అప్పుడసు దొడ్లో జాగ్రత్తగా ఉల్లిగడ్డ వేసి పెంచుతున్నదని
ఊరంతా గుసగుసలాడుతున్నారట – నీ ప్రయోజకత్వమేనా ఇదంతా?"

"..........."

"నా నేల – నా ఇష్టం – ఎవరేయ ఉక్కుమడిగేరు – గంజాయి – గంజాయి తోట
పెంపకం – నన్నేం చేస్తారా. తంతారా మొత్తేస్తారా. అడుగుల మీద కూచుని –
అంబ్రెల్లాకీల్ల కూతలు కూయకండి. రమ్మను"

నా చిక్కిన మొహం చూసి అత్తయ్య అడ్డుకుని "అబ్బే! ఎంత నేరం చేసినా ఆడ
ఉల్లిపాయ మన నేలన పండదురా – చూశావా" అంది
"ఓసి పిచ్చి మేనుగా నువ్వు నోరు మూయ్యవే – చాకులకొప్పులాగా..."
అని ఉల్లిపాయ వాడిన తోటకూరకాడలా తలవొచ్చాడు మామయ్య.

*

ఊళ్ళోపక్కా ఎండ పొయ్యి వెలిగించింది.
బయట ఎండ చురుకెక్కింది.

అప్పుడమ్మగారు దినచర్య ప్రకారం "ఆదిదేవ నమస్తుభ్యం ప్రసీద మమ భాస్కర..." పఠిస్తూ ఎండపొడలో నులకమంచం వాల్చి – దానిమీద వంకాయ ఒరుగులూ, మామిడి టెంకలూ, ఊరేడ రోసిన సున్నుండ రేగుల వడియాల అప్పడాల, చల్ల మిరపకాయల, చింతపండు, తేపవృతి, బట్టలంత పొట్టు, పేల వడియాల విడివిడిగా చేటల్లో చదరంగాలు,

జున్నెళ్ళుగా ఎండబెట్టి - చిన్న కర్ర పుల్ల పట్టుకుని అక్కడే కాపలా కూచున్నాడు.

మంచం పక్కనే చాప మీద కుంకుళ్ళు ఎండబోశాడు. ఆయన కళ్ళల్లో చిన్న పిల్లలు బాణాసంచా ఎండబెట్టుకున్నంత ఉత్సాహం కనిపిస్తోంది. ఎండని బట్టి మంచం దిశ మారుస్తూ అప్పుడప్పుడు పరుపుని కింద తిప్పుతూ ఋచలు పఠించుకుంటూ తన్మయుడవుతున్నాడు.

".....సర్వలోక పితామహః" వడియం విరిచి నోట్లో వేసుకుని నవుల్తూ- "ఆహా! తేజసాం పుంజం వడియానికే... బుజ్జీ.... మీనాక్షీ... బుజ్జీ...."

పిలుపువిని "ఆఁ వచ్చె వచ్చె..." అంటూ ఆదరాబాదరగా వంటింట్లోంచి వచ్చింది.

"ఎక్సలెంట్... చూడ్డానికి నవ్వుగా నోట్లో వేసుకుంటే పుల్లగా...."

"ఏమిటే?"

"వడియాలు! బుజ్జీ! మళ్ళీ పక్కచెప్పు. నీ చేతిమీద పెట్టిన వడియాలకి రుచే కోరు రుచి వుంది"

"ఎందుకుండదూ. అది మన కేశవుడు పెట్టిన చేరంటే..." ఆవిడ మొహం చేటంత చేసుకుని చిక్కగా పరవశంగా నవ్వింది, ఉత్సాహంతో తేరుకుని లోపలికి కదిలింది కొంగుతో కళ్ళు వత్తుకుంటూ.

".... తం సూర్యం ప్రణమామ్యహం... అమ్మా! అసలు మనుష్య ఎన్నటికీ కాదు" తాతకేకకి బెంగగా బయటికి వచ్చి "మళ్ళీ ఏమయ్యింది అవతల పూజా సామగ్రి వుంది..." అంది చిరాగ్గా.

"అందుగా మామిడిటెంకలు కోసావా?"

"లేదు. మర్చిపోయా"

"అందుకే మరి- అనుకోకుండా ఇందాకట్నుంచి నా ఎడంకన్ను టకాటకా అదురుతోంది. అప్పుడే నాకు అనుమానం వచ్చింది - ఏదో గొప్ప విపత్తు రాబోతోందని... ఇదిగో తీసికెళ్ళు... రెండు వెయ్... చింతపండు తగ్గించుకో- తొప్పులప్పు కలుపుకో" టెంకలు అందుకుని వెళ్ళబోతుంటే-

"ఆగు.... అత్యం లేదు... మరగనీ- బాగా మరగనీ. భప్పళం దంపత్యం. మరిగిన కొద్దీ రుచి. బుజ్జీ- జ్ఞాపకం పెట్టుకో. తరవాతలా ఇంకొక ముట్టెంచకు. ఉడకంగా వెయ్ పొనపక్షం రుద్రక్షీ పరిమాణంలా పడాలి" మామయ్యా మాటకి ఎదురొచ్చి "ఆగు- భప్పళం తెల్లవారంటే క్షీరసాగర

మథనంగా కోపంగా బృందావతి - పాపపడితే కాలకరా ఉరిమి కొట్టుప్పుగా ఉప్పెన రివతి - నా తీర్థం రివతి -" అని రయ్యిన వంటింట్లోకి వెళ్లిపోయింది.

'ఆ బిరకి మరక్క నాదికేదో!' అనుకున్నాడు మావయ్య.

*

అది భోజనాల వేళ.

మావయ్య వంటింట అరుగు మీద కూచుని భోజనం చేస్తున్నాడు.

అరుగ్గి దూరంగా గోడకి నిచ్చెన వేసి వుంది. ఆ పక్కనే కూచుని అత్తయ్య అరిటాకులకి కొబ్బరి తురుముతోంది.

మావయ్య తింటూ - "ధూమ్ పోనాల పాపాయి చేయమని చెప్పచెప్పచెప్పి నస్యకింగా.... నిచ్చెన ఎక్కేవా... పాపం పిండికోడన - వెయ్ నిచ్చెన వెయ్"

"నే వెయ్యను గాక వెయ్యను" ప్రత్యేకం తేని స్వరంతో అంది అత్తయ్య.

అదిరి బాణక్కుడింగా మూకి గుటుపిప్పి, ధూడించి - "ఇన్నాళ నా చేతుల నీ బాధ్య మూడింది.... స్త్రీహత్యాపాతకం చుట్టుకోనీ. రౌరవాది నరకాలు రానీ - ఇది తథ్యం...."

"ఈ బూడి ప్రజ్ఞ పెకెంగాని నా చేతుల పని అయ్యేదాకా నువ్వు దిగడం కల్ల" తేల్చి చెప్పింది.

అరుగునుంచి కూడుతున్న ఉత్తరీయం పట్టుకుని కిందకి జారబోయి ప్రయత్నిస్తుంటే "జారి పడ్డావంటే ఎముకలు గాకుండా మారతావ్ - ఆనక నీ ఇష్టం..."

ఆ ప్రయత్నం మానుకుని మళ్ళీ గొంతుకి కూచున్నాడు.

"వచ్చే జన్మలో కుక్కవై పుడతావ్...." శపించాడు మావయ్య.

"ఇదిమాత్రం అంతకంటె గొప్ప బతుకు కనక నా....!"

"వస్త్రసన్యాసం చేసి శివతాండవం చేస్తా - చూస్తూ కూర్చుంటావ్"

"చెయ్ చెయ్ - తొంభై ఏళ్ల నాటి వెన్నుపూస. అదికాస్తా నిక్కబొడిచి విల్లు మళ్ళీ పుటుక్కు మంటుంది."

"దూకమంటే దూకేసుమ - నాకో తప్పులు పనికేదు."

"నోరుమూ సింహాసనకేదు - కేశ్వం -"

అత్తయ్య మాటకి మాట వడ్డిస్తూనే కొబ్బరి తురమడం పూర్తిచేసి, పాలు తీయడానికి ఇనపమూకుడు కుంపటిమీద పెట్టింది. మావయ్య అటక మీంచి అత్తయ్యని తురిమిన కొబ్బరినే మింగేసేలా చూస్తున్నాడు. కళ్లు అంత నిప్పుల్లా వున్నాయి నుదుట కుంకుమబొట్టు మరో కన్నులా మెరుస్తోంది.

అటకెడు అయితే 'ఎవరక్కడ' అన్నాడు.

'నేనే' అంటూ భయంగా ఎదరికి వచ్చాను.

'నువ్వెప్పుడూ సమయానికి వస్తావురా - ఆ నిచ్చెన ఇటు వచ్చు నాయనా" అన్నాడు మావయ్య హాయిగా.

నే కదులబోతుంటే 'నిచ్చెన వేశావా మర్యాద దక్కదు' అంది అత్తయ్య చూపు తిప్పి పాలు వేగిస్తూ.

"దాని కూతలకేం గాని నిచ్చెన ఇటు లాగరా"

నేను తీసుకోడానికి దాని దగ్గరికెళ్ళబోతుంటే గ్రహించి.. మావయ్య "పెద్దమనుషులా వాళ్లు. చెప్పేది నీకర్థమైందా).." అని హుంకరిస్తే ఇకలాభం లేదని నే కదులబోతే - "పెద్దదాన్ని చెబుతున్నా - మాయింటి విషయాల్లో నువ్వు తలదూర్చకు" అని పోలీసు మాదిరి ఇంకెంత హాయిగా హెచ్చరించింది. నేను బిక్కచచ్చి నిలబడిపోయాను.

మావయ్య అసహాయంగా అటక మీదనే వుండిపోయాడు.

"నా పన్ను తీసి చూస్తా.... దొంగా వెధవ... ఇప్పటికే నాకూ అన్యాయం చెయ్యకే -" అరిచాడు.

అత్తయ్య ఏమీ పట్టించుకునే స్థితిలో లేదు.

బుటపటలు సద్దుమణిగాక పాలను సరసరి గిన్నెలోకి ఒడపోయించింది.

మావయ్య అప్రయత్నంగా బిక్కచచ్చి ముక్కు కళ్లు ఎగరేశాడు.

అత్తయ్య ఆకులో కొబ్బరిని తీసి రోటచుట్టూ అంచుకట్టింది. చేతి గాజుల పైకి పాల రుబ్బడం మొదలుపెట్టింది.

మావయ్యలో వుద్రేకం మళ్లీ కెరటంలా లేచింది.

"నమ్మక ద్రోహం అసలు మానవత్వం లేకే వుంది"

అటక మీంచి వస్తున్న మాటలకి రుబ్బురోలు జవాబు చెబుతోంది. రుబ్బడంలో రకరకాల స్థాయీ భేదాల, గమకాల స్వరాలు కల్పిస్తూ వ్యంగ్యానికి వ్యంగ్యం - తిట్టుకి తిట్టు, వుప్పురుపుకి వుప్పురుపూ ధ్వనింపచేస్తూ కచేరీ సాగింది

తీయగా పాప నవ్వింది.

"నీ తండ్రి దక్షుడు. నమ్మక ద్రోహి" మానయ్య మాటకి ఓ చూపు చూసి ఊరుకుంది.
పాత్రం చప్పుడు ఆగింది. చుట్టూ పెట్టిన కొబ్బరిని నలిగిన పాపుకి నెట్టింది.
గాజులు గలగలమన్నాయి.

"నమ్మక ద్రోహం కాకపోతే - సాలంకృత కన్యాదానం చేస్తానని చెప్పిన పెద్దమనిషి
తీరా పెళ్లం వేళకి మొక్కుబడిగా సరిపెడతాడా -" మానయ్య మాటకి ఒక్కసారి
అటకె మాటకి చూసి "అబ్బో అక్కడికి మాదే పరిచ్ఛేదం..." అంటూ
గాజులు పైకి దూసి బరబరా రుద్దేస్తూ - "ఇవేందులు కొట్టం కట్నం నుండి
అయిదు కాసులు బంగారం పెడతామని - ఆఖరికి మూడు కాసుల్లో సంతరూ
నవ్వులాపుగా రిమ్మించుకొన్నారే - దానికే నీకు సరికొండ చెత్త తక్కువ -
నీటి భట్రం" అంటూ పాత్రం తీసి పచ్చడి చేత్తో కలిపింది.

అంత పైనుంచి గమనిస్తున్న మానయ్య - "ఆ పచ్చడి నేయిస్తానికి రుబ్బి
తగ తెయ్యాకే - బాగా మెదగనీ - ఇంకో నాలుగు తిప్పులు తిప్పి తగుడు.
ఉప్పుకళ్లు నలగకుండా తేడాగా చూడు"

ఆవిడ ఏమీ పట్టించుకోకుండా పాత్రన్న రోటి అంచులో సుబ్బరంగా చేత్తో
తుడిచి - పచ్చడిని రాళ్లోనే పాదివి ఆ కొబ్బరి తురిమిన ఆకునే పైన కప్పింది
అక్కడ నుంచి లేచి మిగతా వంటకాలన్నీ ఓ చూపు చూసింది.

"అసలు దక్షిణం సమ్మంధమే అయితే - నా ఖర్మ - ఈ వంటలక్క బతుకు బతకను
దేవుడు చేసేవాడు" అని సణుక్కుంటూ వంటింట్లో నుంచి వెళ్లింది.

"దక్షిణం" అననే మానయ్య మాటకి చూపిన పాలుగా పడగదింపాడు.
పెరట్లోకి వెళ్లి అరటిచెట్టున కొమ్మాకు కోసి తెచ్చి పీటముందు పరిచింది.
నెయ్యి వంచిన వెండి గిన్నెలో పంచపాత్ర విస్తరి పక్కన పెడుతూ "అబ్బో - ఇప్పుడు
పెరుగు వచ్చిన - కొత్త జాగ్రత్తగా తింపు" అంది అత్తయ్య

"అవసర నైవేద్యం తప్ప, అసలు నైవేద్యం ఆ దేవుడికి పెట్టే వరకు ఏ పూజ
పాతనా ఏమో" అనుకుంటూ వంటింటి గుమ్మం తీసి, నీళ్లు జల్లి, అక్కడినుంచే
దూరంగా ఉన్న పూజామందిరానికి చెయ్యి చూపించింది - పిల్లలు తలుపుకుంటూ -
మానయ్య మెల్లగా అటుకె దిగి విస్తరి మీద తిష్ట వేశాడు. నాలుగు ముద్దలు తిని.
మంత్ర ముగ్ధంగా ఉన్నాడు.

కొబ్బరి పచ్చడి ఇంత వేసి గొప్పగాంచి పరిపరి ఆకులు వేసింది అత్తయ్య.
వంటల గుబాళింపులు, వేడివేడి అన్నం, చేత అరిటాకులా కట్టించగా వచ్చే కమ్మటి
వాసనలు మిళితమై అన్నపు తాలికతో నైకి తేకదానే మామయ్య చెప్పే ఆదేశంలా
పరుగులు వచ్చింది.

మొదటి విడత వడ్డించిన ఆవకాయ పచ్చడిని మామయ్య వేళ్లతో తీసి నాలుక్కి రాసుకుని
గట్టిగా వేసి "బుజ్జీ! అద్భుతం! వైకుంఠద్వారంలా నిలబడ్డట్టుంది. నీ చేతుల
అమృతమేదో వుందే" అని ఆస్వాదిస్తూ "ఆహా! అవిగో శంఖుచక్రాలు మధ్యన
తిరునామం - ఎదురుగ కనిపిస్తున్నాయంటే నమ్ము" అన్నాడు తన్మయుడైపోతూ -
అత్తయ్య నవ్వి వెంకటేశ్వరుడితో నెయ్యి వడ్డిస్తూ "అవే గోడ మేకులకి
బూజులోంచి వేళ్లాడిన చేటాకులాంటి - మధ్యన ఎముకపై చప్పటికప్పం -
అవి నీకు శంఖుచక్రాల తిరునామంలా కనిపిస్తున్నాయి - చూస్తూ కూర్చుండటంలో"
ఆవిడ మాటకి మామయ్య హాయిగా నవ్వి "అమ్మా - తప్పకి చిరునవ్వులే పొగడ్తకి
పుట్టినిల్లు కదా" అన్నాడు.
సిగ్గెక్కిన అత్తయ్య పొట్ట బుగ్గల మొహం వెలిగిపోతుండగా లేచింది.
ఆవిడ విసనకర్రతో విసురుతూ కొసరి కొసరి వడ్డిస్తుంటే అన్నదేవుడిలా భక్తి
నోరు చేసుకుని తృప్తిగా భోంచేశాడు.
"బుజ్జీ! ఈ కేళ వంటకి రక్తి కట్టిందే. దీర్ఘసుమంగళీభవ!" అంటూ దీవించి
లేచి చెయ్యి కడుక్కోడానికి బయటకి వెళ్లాడు.
నా చెవికి చేరబడి ప్రశ్నార్థకంగా నిలబడిన నా ముఖం గమనించి "కొబ్బరి చూస్తే
మా మామయ్య నిగ్రహించుకోలేడు. పిసరంత కూడా కూర పచ్చళ్లు పడనివ్వడు.
అందుకే అటక ఎక్కింది. నరకగొట్టే దరిద్రుడికి అనంతకోటి ఉపాయాలు" అత్తయ్య
మాట పూర్తికాకుండానే లోపలికి వచ్చాడు వస్తూనే నన్ను చూసి "మధ్యాహ్నమే
దివెళ్లిపోకు కొంచెం కొంచెం తినడం మీ అమ్మకి నే చెప్పనని చెప్పి ఓ కప్పు కాఫీ
వేయించుకో - తర్వాత కొంచెం భోక్తనైనా పనికొస్తావ్. మన అగ్రహారంలో
ఆడపిల్లకి కరువు లేదు - కొంచెం వెధవ -"
తినేసిన ఎంగిలి ఆకుని తీసి పారేస్తోంది అత్తయ్య - కూడా నేను బయటకు నడిచాను.

*

మురళీ కోటుముందు కూర్చుని - వీధి వాకిళ్ళ ఎదురుగా కనిపెడుతూ

కొబ్బరి ఆకుల్ని చీల్చి బుట్టలుగా చాపల్లా కడుతున్నారు వాళ్ళిద్దరూ. మామయ్య
చేస్తున్న పని ఆపి, పచ్చి కొబ్బరి ఆకులతో రెండు బూరలు చుట్టి, దానికి పీకలు
పెట్టి సన్నాయిల్లా గుచ్చి తయారు చేశాడు. రెండూ ఊది చూసి "బుజ్జీ! నీకోటి
నాకోటి" అన్నాడు. ఇద్దరూ పీపీ పీపీ అని ఉత్సాహంగా బూరలు ఊదుతుంటే
పెరట్లో చెట్లమీద పిట్టలు కంగారు పడ్డాయి - ఏవో కొత్త పక్షులని!
చూసిన అమ్మమ్మ అంటుకుంటూ - "బుజ్జీ! నీకు పెళ్ళి మేళం సిద్ధమైందే!"
"ఎందుకు లేదూ - పెళ్ళిమేళం బుజ్జి ఊదుతున్న మగపెళ్ళివారిదే" అన్నారు.
తంజావూరు నించి సన్నాయి వినబడుతుందన్నారు. దండోళ్ళు, నగారాలు,
తప్పెటలు, తప్పెట్లు, బూరం మేళం - భూమీ ఆకాశం దద్దరిల్లుతుందన్నారు.
అప్పటికి ఏ మేళమూ లేకపోయె. సదా చప్పుడూ లేకుండా పెళ్ళయిందని మావూరి
సంగరెడ్డి సాంబయ్యని బతిమాలితే తూతూ అనిపించాడు. చివరికి వాడికి
ఒక్క వరహా ఇచ్చేసరికి మా తల ప్రాణం తోకకి వచ్చింది-"
"ఇదిగో బూసినారు తెచ్చుకుని ఆట్లాడక. మా పెళ్ళి తక్కువా - అయిదు రోజుల
పెళ్ళని చివరికి పదహారు భోజనంతో సరిపెట్టారా"
"పీపీ....పీపీ...
"బూ ....పీ... బూపీ..."
"పెళ్ళివారు దిగిన పూట పాద్యాలతో పెళ్ళిచుక్కతో - మరోపూట సన్నివారం ఊరేగింపంటి.
అని తక్కువ తిన్నారా - జాడు సంటిగ బంటిపువ్వులు, రెండు నోకళ్ళు
అప్పచ్చులూ ఎటుచూసినా సింహగిరి నోకళ్ళూ తోమెపనంటే బుల్లి.
రెండుకళ్ళ ఎద్దిక మానం చేస్తిరి. అరికల అరిటాకుల బంతిభోజనాల
తో అయితే కిష్కింధాపురి అగ్రహారికుర్రాళ్ళు తొక్కుపచ్చి మిగిల్చారు!
బూబూ... పీపీ...."
"నీ బొంద... వంటలన్నీ చేసుకున్నప్పాలంతా వచ్చాయి - దర్భపుల్లతో నెయ్యి
వడ్డించారు. బూరం బంతిలో.... పీ.... బూ...."
"ఆ మేనమామకు అదే ఎక్కువ అన్నాడు మా బాబయ్య"
"తూ....పీపీ..."
"అసలు నోరెళ్ళ ఘన సంబరాలు చెప్పేసి ఉన్నాయి. సుబ్బమ్మకూతురు,
కంచిబుచ్చి, మంచి సుబ్బయ్య శేషగిరి..." అనగానే అత్తయ్య అందుకుని

"పనస పొట్టు ఆవ పెట్టు, అరటికాయ అంటు పులుసు – తెలుసు. ఈ ఐదున్నర ఘన సంవత్సరాలు. ఈ అక్షరాలే వెళ్ళగా ఘటించుకోవాలి? విని విని నా చెవులు చిల్లులు పడ్డాయి. నా పుణ్యాన – పెట్టుకోవడానికి దుద్దులు లేవుగాని చిల్లులు మాత్రం మిగిలాయి...."

"ఇదిగో ప్రస్తావన వచ్చింది. నేను ఘోషిస్తోంది పాకశాస్త్రం గురించి"

"ఊ ఊ.... ఓ.... ఓ"

"అన్ని వేదాల్లోనే పాకవేదం కూడా అపౌరుషేయం. అపౌరుషేయం అంటే నీకు తెలియదు. నిరక్షరకుక్షివి. అంటే కూడా తెలియదు. పరిపాటి పరంపరగా సంక్రమించే విద్య – పాకవేదంలో కూడా ఉద్దండ అనుభవజ్ఞులు పాటించవలె" అనగానే "ఊఊ ఊఊ ఓఓఓఓ... ఓఓఓఓ ఊఊఊ" గావేరా ఉన్మత్త అత్తయ్యంటే_

"పారేయి వెధవ గరిటె అవతల పారేయి. వయోధర్మం లేకుండా ఏమిటీ పిల్లచేష్టలు" అంటూ అత్తయ్య చేతిలో గరిటె లాగి అవతల పారేశాడు. అత్తయ్య కొప్పుమిట్టుమీంచి తెచ్చి మావయ్య చేతిలో గరిటె లాక్కొంది. ఇద్దరి మధ్య పెనుగులాట ప్రారంభమైంది. మరికాసేపటికి పైన అత్తయ్య చేతిలోనూ కింద మావయ్య గుప్పిట్లోనూ ఉన్నాయి. ఆ పట్టులా ఉండగా "ఫట్" అన్న గరిటె మోతకి ఇద్దరూ గుప్పిట్లు వదలి వెనక్కి జారారు. ఎవరి అన్నట్టు.

"నేనే! గరిటె విరిగి పోతేనే...." అని నొక్కాను.

మావయ్య మధ్యకి విరిగిపోయిన గరిటెముక్కలు తీసి విదిలించి –

"పోవర – వెళ్ళిపో – ఎంత కాలంతో బాగా వుంటున్నట్టుగా వున్నదో తెలిసిన"

"..........."

"సరే! నేనూ మన్నాను, అది మన్నాను దీపాలార్పేసి ఆడవాళ్ళు వెళ్ళిపోయాకే కూడా ఒకే వస్త్రంతో భోజనం చేయడం కన్నా గొప్పదని సుద్ద అబద్ధాలన్నీ ప్రచారం చేసేసి నన్నూ నా ఆడవాళ్ళనే అప్రతిష్ఠపాలు చేయాలన్నచ్చెప్పి....." మావయ్య తీవ్ర కోపావేశంతో పడిపోతే అత్తయ్య జోక్యం చేసుకుని "అబ్బాయి మాటకీ మాటకీ ఆయన చేత అబద్ధాలాడించకండి. అసలే మావయ్య నరకంలో పడతారని చెప్పా పాపం! అని సద్దిచెప్పింది. మావయ్య తక్షణం గరిటె అందుకుని పిచ్చిపిచ్చిగా ప్రసాదం వెళ్లబెట్టాడు.

*

నడిమింట్లో ఓ వైపు గోడకు ఉయ్యాలబల్ల వుండేది. మరోవైపు సన్న ఏనుగు నంబర్లు పందిరిపట్టె మంచం వుండేది. మావయ్య అభిప్రాయం

వేళ కాసేపు ఉయ్యాల మీద జోగేవాడు.

క్రీం క్రీం అంటూ ఉయ్యాల గొలుసులు జోకొడుతుంటే మగన్ను గాలంటి కళ్ళుతిప్పి చూశాడు. గడపవరకూ కూచుని పత్తివిప్పి వత్తులు చేస్తున్న అత్తయ్యగారి చూసి ఏడో నాన్నకొన్న వాటిలా చుట్టుకున్న తీగ "– రేపటి కూడా మాటామంటా ఏమన్న పూలజాడలా!" అన్నాడు పెద్ద సమస్య అయినంత కంగారుగా.

"రేపటి సంగతి రేపు – తెల్లవారనీ" అన్నది వదినమ్మ మెత్తగా.

మాకంతా మీవంటి ఆలోచన తీవ్రత కనిపిస్తోంది. ఉన్నట్టుండి అత్తయ్య కథ మొదలు పెట్టింది – "భర్తృహరి గారూ – సుమ్మంగాక మస్తిరాదొస్తే 'రేపటి' అన్నట్టు అదివిని భోజులవారు నవ్వారట. ఎందుకలా నవ్వుతున్నారు అని అన్నగారడిగితే నువ్వు రేపటిదాక బ్రతుకుతావని ఖచ్చితంగా ఉంటావు కద అని ఆనందపడుతున్నా అన్నారట! అప్పుడు భర్తృహరి సిగ్గుపడిపోయి మస్తిపోని పంపాడట" అని ముగించింది.

ఉయ్యాల క్రీం కిరం నీరసంగా వుంది.

"అమ్మా! అదో చిత్రం – నాకో తెలుస్తుంది. దేవుడు ఎవ్వరికీ మీద పిల్లలనీ పెడతాడు. మనం పుట్టగానే – వీడికి ఇన్ని రోజులు అని ఎంచి ఎవరికి వారికి అంకెలు వేసేసి ఆకుల మీద దస్కత్తులు పెట్టేస్తాడు. వాడి వంతు ఆకుల చెల్లిపోయాయనుకో ఒంటరిగా ఉంటుంది! మిగతేది లేదు. అయితే ఆ అంకెలు కనిపించవు మనకి. ఆ లిపి అర్థం కాదు. అంతటి అదంతా నిగూఢం" ఆయన వేదాంతం పూర్తి కాకుండానే అత్తయ్య లోపలికి వెళ్ళింది.

"ఇవి ఆత్మీయ విషయాలు. నీకు చెప్పిన అంతవరకూ అర్థం అవుతాయా!"

వంటింట్లోంచి చప్పుడులు విని పించాయి. మరి కాసేపటికి అత్తయ్య చిన్న వెండి గిన్నెలో ఘుమ ఘుమల వచ్చి ఆయనకి అందించింది.

"వకీపాగా! ఎంత రుచి తగిలిందే!" అని విస్తుపోయి "బాంచ్ మస్తిల్లా వెళ్ళాయ్" అంటూ నోట్లో వేసుకుని "ఉప్పూ కారం సరిగా ఏ నైపుణ్యం చూపితేడు ఓ లక్షణంగా సమకూరడం వల్ల వకీపాగాకి వైభవం దక్కింది"

"నిజమే! చిన్నప్పుడు నేర్చుకున్న – ఇప్పుడూ ఇదే రకం. ఏ యాత్ర ఏ పాత్ర! మనుషులకి ఇంకా కాసు కావాల్సింది. కాశీ వెళ్ళినా గంగ స్నానం చేయిస్తానంటే ఏం అంటాను – దేనికైనా ప్రాప్తం వుండాలి" అత్తయ్య గొంతు బరువైంది.

ఆయనేమీ చలించలేదు. పైగా ఒక్కొక్కటే నాన్నకి విసురుకుంటూ
"అమ్మా! ఒక్క సూక్ష్మం చెబుతా విను. గంగ కెరటాన్నే పుణ్యమనుకోడం నీ
అజ్ఞానం. కెరటం పుట్టిన మళ్ళీ వొళ్ళు వొళ్ళు కెరటపు మీద కూరుస్తుంది.
సువర్ణముఖిగా చెలమ మీద్ఘపై కరిగి స్త్రీలైనా బిగుసుకుంటుంది. కృష్ణవేణి
కెరటాల్లు తునకై పాయి పాయి కెరటం మీద నడుస్తూనే దిగుతుంది.
గోదారి ఆకాశ గంగన కనకదుర్గమ్మకి నీళ్ళ కవళ్ళ సారె పంపుతుంది. అందుకని
గంగాస్నానం కోసం కెరటానికి వెళ్ళక్కర్లేదు బుజ్జీ — తొలకరి వానకి మన
చూరు కింద తలపెడితే ఏడునదుల్లో స్నానం చేసిన ఫలమూ తప్పదు
ఏడు జన్మలకీ సరిపడా పుణ్యమూ వస్తుంది."
"పుణ్యం కాదు. పుట్టెడు జలుబూ వస్తుంది. నీ వెర్రి వేదాంతం వినీవినీ నాకు
పిచ్చెక్కిపోతోంది. ఎప్పుడో ఆ పిచ్చిలో నిన్ను చంపి నే చచ్చిపోతానుకుంటా
పీడా వదుల్తుంది" కళ్ళల్లో నీళ్ళు తిరిగాయి.
మామయ్య విలాసంగా నవ్వి "మరిచావేం — అదే ఆనందస్థితి! చేరుకున్నావ్!
నాకు జన్మ రాహిత్యం తప్పదే బుజ్జీ!! వచ్చే జన్మలో వెర్రిపిల్లని
వెతుక్కోవాల్సిందే —"
అత్తయ్య కూడా నవ్వాపుకోలేక కళ్ళొత్తుకుంటూ నవ్వుకుంటుంది.

*

పెద్దలు ఇచ్చిన మామిడితోట భూమి ఉంది అప్పుడు మాకి. ఏటా సంక్రాంతికి
మాడు పుట్లు కలిపి ధాన్యం వస్తే ముందు వైపు పాతర వేయించేవాడు.
ఏడాదికి వచ్చే రకం దానికి పాతర తీయించి ఆ పుట్ల ధాన్యం బజారు వరకు వేసుకునికి
వేరుగ ఉంచుతూ పాయించి, మిగిలిన అమ్మేసి పై ఖర్చుకి పక్కన పెట్టేవాడు.
తొలకరించగానే పుట్టిన పాతర గుంట మీద పాల్లు పోసి, చక్కగా కడిగి
పెట్టేవాడు. ఇది ఇంట్లో ఉండే పాతపట్ట మీద గాల గడ్డపారం పట్టుకుని
పొడుగు వినాయక చవితికి పండిళ్ళు వొంగి పాయమీద కొసేవి. కొయ్యతిరగలి
ముందేసుకుని ఎదురు బొదురుగా కూచుని వరి ధాన్యం విసురుకునే వాళ్ళు.
"పట్టుకవరి చాలు… నువ్వే ఏడ తప్పుకున్నావ్…. ఏకాపాదపరం… మనకోసం…'
ఇద్దరూ ఒకళ్ళకొకరు కసురుకుంటూ విసురుకుంటూ పూర్తి చేసి, కుండల్లోంచి
బియ్యం బానకి ఎత్తేవారు.

"నాచేత నెత్తురు కూడు తినిపిస్తున్నావ్" అని ఆవిడ గొణిగితే — "ఆ! మరే! రక్షసుల
ఇష్టంగా తింటారనే...." మావయ్య మాటకి నేనైతే కిసుక్కున నవ్వేసేది.
ఎప్పుడు చూసినా ఇద్దరూ ఏదో పనులు చేసుకుంటూ వుండేవారు.
పొరుగూరు తరువాతం వస్తే ఏమి చెప్పాలి! కొలుపు మరియాయి నాటకుంటూ
పెళ్లపనులు చేసి పెడేసేవాళ్లు పొరుగూరువాళ్లు.
నాకింకా చెల్లెకళ్లకు పని తొక్కారాతే వేరే పనులు కల్పించుకునేవాళ్లు.
ఊరగాయలు చేసి చక్కగా సదరటం; పొడేసిన బెండలు నోరూ నరకేసి ఎండలో
పందిళ్లో ఆర్లేవారు. రెండు మిగిలిన ... పాలుపోసి తెలుగు పాతర వేసేవారు.
వాకిలి ముందు ఇంటివైపుకి వారి పెద్ద వేపచెట్టు వుండేది. వైశాఖంలో దాని
వేప పూతకి చెట్టుకింద చాప పరిచి, మధ్యాన్నాలు చల్లగా కబుర్లతో కాలక్షేపం చేసేవారు
ఆరోజు ఇద్దరూ చెట్టుకింద చాపమీద కూచుని వైకుంఠపాళీ ఆడుతున్నారు.
పంచలు వేస్తూ పావులు కదుపుతున్నారు. మావయ్య పాము నోటపడి జారాడు.
అత్తయ్య నిచ్చెనమీద నడుస్తోంది.
"చూడు చూడు — రామచిలుక మామిడిపండు తెచ్చుకు తింటోంది" అన్నాడు పైకిచూస్తూ.
అత్తయ్య వేపచెట్టుమీదకి పరిశీలనగా చూసి కళ్లతో వెతికి "మామిడిపండు
కొరుక్కు తినే అది చిలుక కాదు — ఉడుత" అంది.
"చిలుక! ఎర్రని ముక్కు పచ్చని తోక కనిపిస్తుంటేనూ...."
"ఉడుత! రెండువైపు గీసిన మూడు గీతలూ స్పష్టంగా కనిపిస్తుంటేనూ...."
వాళ్ల వాదనలో ఉడుతో చిలుకో తేలకుండానే అది పారిపోయింది. అత్తయ్య
చూపు మళ్లీ ఆటమీదికి మళ్లింది. తేలుకుట్టినట్టు ఒక్కసారి పెద్దగా
"అయ్యో దేవుడో — నా పావు కదిపేవాడు — మోసం చేశాడు" అరిచింది అత్తయ్య
"మోసం చేయాల్సిన అవసరం ఈ అప్పడుకి లేదు" అన్నాడు గంభీరంగా.
"ఆడదాన్ని అన్యాయం చేస్తే నరకానికి పోతావ్.. అక్కడ రక్కసులు పాదులో వేసి
అయ్యోయని ఏడుస్తూ తీయని పక్షి చేత జోలలు పాడిస్తారు — ఆc!"
"ఏం పర్లేదు. ఆ జోలలతో అమాయకులు పిల్లలు పెరిగి పెద్దవాళ్లవతారు —"
"ఓరి మాయల పకీరా! నీతో ఆటకి కూచోడం నాదే తప్పు"
మావా బావా విసురుకున్నారు. ఇవాళ్టికి స్వస్తిచెప్పి గవ్వలు అందుకున్నారు.
పందెపు గవ్వ తనకి తగిలి 'అబ్బ' అన్నాను.



రెండు కళ్ళు తీవ్రంగా నన్ను చూస్తున్నాయి.

"ఒరే విభీషణాయ్ ఇటు రారా" అని పిలిచాడు మావయ్య తీవ్ర స్వరంతో.

అత్తయ్య "నొప్పి తీసిన రాలు తుడిచిన పోదు - చీర చెంగులు పెట్టి అద్దిన పోదు - పైట చెంగుల తోటి ప్రతిమిన పోదు -" అని పాడుకుంటూ చెదిరిపోయిన నవ్వుల తరుగుతూ వెళుతోంది.

"రమ్మంటే రావేరా" అంటూ గట్టిగా పిలిచాడు మావయ్య.

అప్పటికే ఆయన బాధను వెలిబుచ్చి బాగోగుల దాకా గంధం పట్టించుకున్నాడేమో కళ్ళుమాత్రం కనిపిస్తే దయ్యాలా వున్నాడు. చచ్చేంత భయంగా వెళ్ళి దగ్గర నిలబడ్డాను. ఆ భయంతో చేతులు కూడా కట్టుకున్నాను.

"అతి వినయం ప్రదర్శించకు. అడిగిందానికి సమాధానం చెప్పు"

" "

....

"మా చెల్లెలికి నేను రోజూ తలదువ్వి జడవేస్తున్నానని ఊరంతా టాంటాం వేస్తున్నావట - ఏదో చెయ్యి తిరగక అది ఏడుస్తుంటే కాస్త సాయం చేస్తే

అది నీకు వేళాకోళంగా వుందా ?"

నేనేదో చెప్పబోతుంటే చెయ్యెత్తి వారించి" అప్పడను అనేవాడు —

గోరింటాకు రుబ్బి పెళ్లాం చేతికి కొకరకు పోసి మరీ పెట్టాడని అగ్రహారమ్మొత్తమంతా ఆడి పోసుకుంటున్నారట — ?"

"..............."

"ఆ — నా బొంద — ఉబలాటం తప్ప ఏముందని చచ్చింది" అంది అత్తయ్య నవ్వుల కుప్పబోస్తూ —

మానయ్య ఒక్కసారి ఉలుకు పడ్డాడు.

"నరకొమ్ము మింగి చచ్చావా — పిచ్చిపక్షి..." ఆవిడ్ని గసిరి మళ్ళీనమూద పడ్డాడు

"నా అదృష్టానికి మహాపాపంత తేడు నే నయము .... వెధవ .... వెధవన్నర వెధవ .... పోనీ బాగుందని వెధవ్వి చేస్తే నీ తాత .... దానికి మొదురు వినుగుంతా పడి పడి పోయావా..." మానయ్య నోరుబెంబుకు అరుస్తుంటే అత్తయ్య అందుకుని

"పాడతకేం గని పెళ్లరుద్ధి స్నానం చేయిస్తున్నాడని చెప్పేవు రోయ్ — నువ్వసలే తిక్కలం తెలీని వెధవ్వి —" అంది హెచ్చరికగా.

పళ్ళుకొరికి చెప్పినా కూడా కప్పేస్తూ కోతులోడు గుండెకి చుట్టుకున్నాడు మా అప్పడిను మానయ్య.

*

అది శ్రావణ మాసం. నేను చిత్తకాగా వుంది. శుక్రవారం పేరంటానికి అత్తయ్య మా ఇంటికి వచ్చింది.

మరికాసేపటికల్లా మానయ్య చేతికర్ర, మెరిసిన పంతగు పట్టుకుని వచ్చి మా వీధి అరుగుమీద కూచున్నాడు. ఇంకా అప్పటికి సూర్యాస్తమయం కాలేదు.

"క్షణం కూడా వదలి వుండలేడు — కొత్తపెళ్లికొడుకు" అనీ "ఎమ్మెకొకి ఎత్తుకు పోతుందని భయం" అనీ సరసానికి వరసైన వాళ్ళు పేరంటాళ్ళు అత్తయ్యని ఆటపట్టించారు.

మానయ్య క్షణాలు లెక్కపెడుతూ మాటిమాటికీ లోపలికి తొంగి చూస్తున్నాడు.

పేరంటాళ్లంతా కదిలి వెళ్లిపోయాక —

అమ్మ పళ్లెంలో తాంబూలం, పళ్లూ నానబాలు పెట్టుకుని అరుగుమీద కూచున్న మానయ్య చేతికి ఇచ్చింది. ఆయన మొహం నిండుగా వెలిగింది. అమ్మ మానయ్య

కాళ్లకి మొక్కింది. తనమీద 'దీర్ఘసుమంగళీభవ' అని నోరారా దీవించాడు.
"పొద్దుపోకపోతే దానికి కన్నుకనబడదు - అసలే ముసలి - జారిపడితే
నా కాళ్ళు కోస్తుందని వచ్చా" అన్నాడు మావయ్య సంజాయిషీగా -
"ఆది దంపతుల్లా మీ ఇద్దరూ వచ్చారు. నిజంగా నా నోము పండింది. ఆ పళ్లెం
ఇటివ్వండి. పిల్లాడితో ఇంటికి పంపుతా" అంది అమ్మ మర్యాదగా.
"ఆఁ ఎందుకమ్మా - చూడొస్తాం -" అంటూ పై తువ్వాలు పరిచి వాయనం అందులో
కుమ్మరించి పళ్లెం అమ్మచేతికిచ్చేశాడు మావయ్య.
అత్తయ్య నడుముచుట్టూ తాడ చుట్టుతో, గంధం పూసిన మెడతో, పసుపు
కాళ్లతో ఘల్లు ఘల్లుమంటూ కొంగులో వాయనం పట్టుకుని బయటకు
వచ్చింది. మావయ్య ఆమెని నిలువెల్లా ఓసారి తేరిపార చూశాడు.
అప్పుడే పాలవాళ్లు ఇళ్లకి వస్తున్నారు. గొడ్లవెంట వస్తున్న మా నాన్న మావయ్యని
చూసి "వాళ్ల ఆవునీ దూడనీ బావకి చూపించు - మళ్లీ ఆయన దొరకడు
ఏ కళనున్నాడో యివ్వాళ మెట్టు దిగాడు." అని నాకు పురమాయించాడు
నేను వాళ్ల ఆవునీ దూడనీ తోలుకొచ్చి అరుగు దగ్గర నిలబెట్టాను. మావయ్య
అరుగు దిగి ఆవు మెడ నిమురుతూ "మీ చేతుల్లో వుండగా దానికేం లోటు!
కామధేనువు లాగుంది"
తన తువ్వాల్లోంచి గుప్పెడు శనగలు తీసి చేత్తో నోటికి అందిచ్చాడు. ఆవు
ఆత్రంగా తినేసి మావయ్య అరచేతిని కూడా నాకింది. ఆ స్పర్శను కాసేపు
ఆనందంగా అనుభవించాడు.
దూడ ఒకచోట నిలవక చెంగనాలు వేస్తోంది.
మావయ్య ఆవు ఒళ్లంతా నిమిరి "మళ్లీ ఈన్నప్పుడు పెరుగు పెడతావమ్మా"
అన్నాడు మురిపెంగా.
"ఇంకో మూడు నెలలు ఆగాలి బావా" అన్నాడు మా నాన్న.
ఆవు మెడలో గంటకదిలి చప్పుడైంది.
"సత్యం - ఋణానుబంధ రూపేణా పశు-పత్ని-సుత-ఆలయం అన్నాడు గాని
చెప్పిన మర్చిపోయాడయ్యా - అసలు ఋణానుబంధం చెప్పడే-" అన్నాడు
మావయ్య గంభీరంగా.
"మాకెప్పుడూ అదే యావ" అని ప్రస్తావన మార్చి - సైగతో చెప్పి నా చేత కూడా

మావయ్య కళ్లకి మొక్కేం బాగు అన్నా నేను.
"నా అంత వాడివి నీవవ్వాలి పాడికి గాడిదా" అన్నాడు మావయ్య వెన్ను మీద చెయ్యివేసి.
"పాపం అంతే ఏమయినా మంచి మాట అనకూడదూ" అంది అత్తయ్య.
మావయ్య నవ్వుతూ నవ్వి "మా అత్తయ్య లాంటి మంచి పెళ్లాం నీకు దొరకాలి" అన్నాడు.
"అట్లా అన్నారు బాగుంది" అంది అత్తయ్య గర్వంగా చూసి నవ్వుతో!
ఇద్దరూ కదిలారు. అమ్మా నాన్న, అక్కా దూరం, నేను వీధి వాకిలి సాగనంపాం.
ఇక ఇద్దరూ వీధిన పడ్డారు.
మావయ్య ముఖం మీద చిన్న మాట - చేతులో పంతులు చేతికర్ర).
"ఆ మాట ఇటివ్వు నే చెప్తా..." చెయ్యి చాపుతూ అంది అత్తయ్య.
"నేనివ్వను - ఇది నా వాయనం - ప్రత్యేకం ఇచ్చారు."
"ఇచ్చుకో పాత పేరంటాలివి వచ్చాకని - మాట జారితే మట్టి పాలవుతాయ్"
"ఏమి అనక్కు - ఇదిగో ఇంటికెళ్లాక మళ్లీ తిరిగేసి పెట్టుకు. నా వాయనం నాదే - ఇప్పుడే చెబుతున్నా" అడ్డం తిరిగి నవ్వుతూ మెలిక తిరిగాడు మావయ్య.
"పిల్లపాట అన్న నానగా తింటే....."
"అది నా స్వార్జితం - నా పుణ్యఫలం - నా జోక్యం సహించను -" మావయ్య సుస్పష్టంగా చెప్పాడు.
"సరే పద - ముందు ఇంటికి చేరనీ - ఇంత రొప్పు మనిషిని నే భరించలేను బాబూ"
"అటక ఎక్కించి వచ్చిన తీరికే - నిన్నూ యీ జన్మకి నమ్మాలని వుందే!"
"శ్రీవారి శుక్రవారం పూట వీధిలో పంచాయతీ పెడతావ - నవ్వి పేరంటంలో నానా మాటలూ అని నవ్వారు. నా పనికి అయిపోయింది - ఇదిగో ప్రతిదానికీ నా మీద ఇంటికొచ్చి మీద తోసుకుంటే - అయిదుగురు బిడ్డల తల్లి - ఏమనుకుంటున్నారో - కిక్ చేసి కబురు పెడితే రెక్కలు కట్టుకు వాల్తారు. వచ్చినా పల్లకీ ఎక్కించి తీసికెళ్తారు" అత్తయ్య కంఠంలో కోపం బాధ.
"ఓహోస్ - సమయం వస్తే నన్నూ తీసికెళ్తారు పల్లకీలో - కాని నాకు విషయంలో రోజు ప్రసక్తి లేదు" అన్నాడు తెగేసి.
పేరంటానికి వెళ్లిన పందిరి మళ్లీ గూటికి చేరింది.

పందిరి మంచం మీద కూచుని పాలిపించిన నగలని తీసి రాగిచెంబుతో తుడిచి
తీర్థం తాగి - "బువ్వ బాగుంది" అన్నాడు తేన్పుస్తూ.
ఆవిడ టిః కొట్టింది ఆవలిస్తూ.
కిటికీ గుండా పందిరి మంచం మీద పడుతున్న వెన్నెల పట్టి తడుముతూ
"అమ్మా చూశావా! వెన్నెల కొబ్బరి తురిమి ఆరబోసినట్టుంది"
"వింటూ ఇప్పుడు కొబ్బరి తాజా చేయమంటావా ఏంటి - పొద్దోయింది - పడుకో"
"నిద్ర రావడం లేదు - మనసు ఇవాళ చిత్రంగా వుంది"
"కళ్లు మూసుకో - అదే వస్తుంది"
"మాట పడుండే...."
ఆయన వాలకం చూసి ఆవిడ లేచి దగ్గరగా కూచుంది
"సత్సంగత్వే నిస్సంగత్వం.... తోడూనీడా నాకు దొరికినంత గొప్పగా ఆ దేవుడికి కూడా దొరికి వుండదే"
"అవన్నీ ఇప్పుడెందుకూ?"
"ఎందుకో అనాలనిపిస్తోంది. నాకు ఆ దక్షిణం సమ్బంధమే కుదరకుంటే ఈ వైభవం నాకు దక్కేదా? నా బతుకు ఎట్లా వుండేది - పోదరిని పెద్దమ్మగా ..... పాపం...."
"ఆ దక్షిణం లేదు ఎత్తుసారం లేదు"
ఆ మాటకి అనుమానంగా ఆమె కళ్లల్లోకి చూశాడు.
"నిజం. మన కృష్ణ మీద ఒట్టు.... పోరికే నిన్ను ఉడికించడానికి అనడమే ఉత్తుత్తినే -"
ఆమె మాటకి మంచుకురిసిన తమ్మిరేకుల్లా వున్న ఆయన కళ్లు మెరిశాయి
"మొండి ఘటాన్ని దారికి తేవడానికే ఆ దక్షిణం - మాధవుడి మీద ఒట్టు అనుకున్నదే అయినా ఒక్కటే సమ్బంధం. నాకు నలుమూల మోజు లేదు. అది లేకన్నా వెలితే లేదు. నారాయణుడి సాక్షిగా చెబుతున్నా" అంది చేతులు చెంపలేస్తూ.
"బుజ్జమ్మా! ఎంత చల్లటి మాట చెప్పావే" అంటూ హాయిగా ఊపిరి పీల్చాడు
అదే ఆఖరి మాట. అదే చివరి శ్వాస.
తెల్లటి వస్త్రంలా ఆయన దేహాన్ని వెన్నెల నిలువెల్లా కప్పింది.
కోడికూత అందుకుని పావురాలు పిల్లలూ రెక్కలు కొట్టుకు వాలారు.

పల్లకీ ఎక్కించి తీసికెళ్లారు తండ్రిని.
మనవళ్లు మనవరాళ్లు అటువైపువాళ్లు ఇటువైపువాళ్లు అంతా వచ్చారు.
"కంచంత బంగారం వున్నా 'మా ఇద్దరికీ ఈ యోగం' అన్నట్లు బతికారు"
అనుకున్నారు అందరూ.
"ఇంక నాకు పొద్దు పోదమ్మ. చలికంటే చలికే – ఉడుకంటే ఉడుకే –
కదనే వాడెవడు? సుకుమారంగా పెద్దమనిషి దాటిపోయింది – ఇక నాకు
క్షణాలు కదులు" అని అత్తయ్య గోడు గోడున ఏడ్చింది.
పెరటి తోట తల వాల్చింది – మహరాజ పోషకుడు మరి లేడని.

నేను రాజులకి ఆయింటి బాయలకు వెళ్లలేక పోయాను.
మావయ్య వేసిన తోట పాతబడా వున్న జ్ఞాపకాలు.....!

అనుకుపడిన కళ్లు అటే బారేస్తున్నాయి. వెళితే అత్తయ్య ఒక్కతే
కుంకుడు చెట్టు కింద కూర్చుని వుంది.

నన్ను చూసి ఒక్కసారి బావురుమంది. నన్ను దగ్గరగా కూర్చోబెట్టుకుంది.
నాకేం మాట్లాడాలో తెలియదు. కాసేపటికి ఆవిడే తెప్పరిల్లింది.

"అమ్మా! నీతో నిజం చెబుతున్నా – నేను ముందు దాటిపోతానేమోనని
క్షణక్షణం భయపడి చచ్చేదాన్ని. ఇప్పుడు నాకు పెద్ద బరువు తీరింది –"

నాకు అత్తయ్య మాటలు విడ్డూరంగా తోచాయి.

"నేను ముందు పోతే పసుపు కుంకాలు మిగిలేవేమో గాని ఆ
మొగుడు ఎంత అవస్థ పడేవాడో నాకు తెలుసు. పైనున్న భగవంతుడికి తెలుసు.
ఒక్కో – ఈ చెట్టు కింద కూర్చుని చెబుతున్నా – 'దేవుడా ఈ మనిషిని
తీసికెళ్లు – ఆనక నా సంగతి చూడు' అని రోజూ దణ్ణం పెట్టుకునేదాన్ని.
మొగుడి చావు కోరుకునే పెళ్లాం ఉంటుందా అనుకోకు. వుంటారు.
నాకు మీ మావయ్యంటే చచ్చేంత ఇష్టంరా. ఆయన ముచ్చట చెల్లకపోయినా
కోరికే తీరక పోయినా నా ప్రాణం కొట్టుకునేది"

అత్తయ్య చెబుతూంటే ఊ ఊ అనకుండా మౌనంగా వింటున్నాను.
"చీకటంటే భయం – ఉరిమితే భయం – మెరుపంటే భయం – నే పక్కనుంటే
వుండక పోతే ఎవరు ధైర్యం ఇస్తారు! అర్ధరాత్రి పూట ఆకలేస్తోందని లేచి కూర్చుంటే
ఆవిరి కుడుములూ కందట్లు పొంగడాలూ ఎవరు చేసి పెడతారు! పిల్లల

పిలకేస్తే పిచ్చి వెర్రి కోరిక ఎవరు తీస్తారు? కొడుకా – కోడలా – మనవడా –
చెప్పరా! నేనన్నది కరెక్టే కదా?"

"............"

"ముమ్మాటికీ మహాప్రభువేరా" అని ఉలికిపడి –

"అబ్బాయీ! నీ అంటే నీ, నువ్వేంటో నువ్వేమి కొడుకువేవిటి అసలు ఏకంగా
తెగ మరుపుగా ఉందిరా – మేం చూడని పెళ్ళాలున్నది ఎప్పుడో... అప్పుడే
పెళ్ళి పల్లకీ గానే మళ్ళి పోయాం"

అత్తయ్య మాటలకి అర్థం కానట్లు చూశాను. తాతయ్య పెదవుల మీద చిన్నా నవ్వు మెరిసింది
"ఏమైందంటే... పట్నం కెళ్ళే ఉద్యోగం పల్లకీలో పోతోన్నా అప్పారావు గాడికి
తాసీల్దారంటే – ఊరి గ్రామాల తన బుద్ధి చర్యం కోసంకి వాడేసుకున్న మాట
విప్పి పిడికెడు వేరుశనక్కాయలు నా ఒడిలో పోశాడు. నా కళ్ళ
ధుమ్ములేచింది. నిండా తాగి అబ్బున ఏడ్చింది. "తిను తిను. బాగుంటాయ్.
కొబ్బరి పాలతో ఉంటాయని తెల్సును" అన్నావు. ప్రాంక్కి మానసమైన రోజేరు – ఆ
అబ్బాయికి ఎంత ధైర్యం – అనుకున్నా. హుం ప్రధానంగా మా సాహసం అక్కడే
మొదలైంది. వాడెవడో మంచివాడే. ఎందుకు తనే రక్షం అని సరికుదిరింది.
పెట్టి పెళ్ళి అయినా పల్లకీలో ఆంగ్లాబాయి తిన్న వేరుశనక్కాయలు రుచి ఇప్పటికీ
నా నాలిక మీద వుందిరా –" అరునవ్వు చెమర్చినట్లుంది.

ఒకసారి దీర్ఘంగా శ్వాస పీల్చి నిట్టూర్చుకుంది అత్తయ్య.

"ఎక్కడెక్కడో వున్న పిల్లల్ని పచ్చటి చెట్లల్లో చూసుకోడం నేర్పించాడు.
మీ తాతయ్య ఇక్కడే సాహసంలో కలిసినన్న కబుర్లు చెప్పాడు
ఉత్తరాలు రాసుకోవు కబుర్లే కదు. బతుకు బరువు తగ్గించే ఊసులు.
నేను కన్న పూసే ప్రతి చెట్టు గానూ మా తాతయ్యని చూసుకోగలను
పక్క బంగారంగా కలిసి పోయాం. బంగారం పండించింది. ఇదిగో ఈ
పక్క మడ్డి మిగిలింది. ప్రమదనేని కత్తి వెన్నెల్లోనుంది! నా వెన్నెల్ల
ఆయుపాలనిచ్చే నేను...." వెక్కిళ్ళు వినిపించాయి.

"ఇన్ని చెప్పి మరి మళ్ళీ ఎందుకు ఏడుస్తావ్" అని నసిగాను.

అత్తయ్య ఉలిక్కిపడి నాకేసి చూసి –

"మరి బతుకంటే అదేరా బరువయ్య" అని బోసిగా నవ్వింది.*

Writer's Contact

శ్రీరమణ

27 OM NAGAR COLONY

NEW MOHAMMADI LINES

LANGAR HOUSE

HYDERABAD - 500 008.

Ph. (040) 2351 4358

e-mail : srisriramana@gmail.com

OKE OKKA MIDHUNAM

(Exactly as originally printed in RACHANA - Telugu Monthly in February, 1998)

by Sriramana



సంపూర్ణంగా

దస్తూరీ తిలకం

దిద్దిన

ఒకే ఒక్క

కథ

మిథునం

కాహిని బుక్స్ వారి ప్రథమ ప్రచురణ

42 Pages :: Price : ₹ 60/-

ISBN 978-81-928000-0-4

9 788192 800004

కాహిని బుక్స్

"యడ్లపాటి వారి ఇల్లు"

ఇం.నెం. 1-9-286/2/P విద్యానగర్

(శంకరమఠం దగ్గర)

హైదరాబాద్ - 500044